
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
ఆదివారం 20 ఏప్రిల్ 2025 12 పేజీలు



## ప్రణాళికా బద్ధంగా

# యాసంగి పంట కొనుగోలు చర్యలు

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావం
- తాళ్ళుతరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు
- సన్న బియ్యం సరఫరా , ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్

సూర్య పెద్దపల్లి ప్రతినిధి




ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం హైదరాబాద్ నుంచి సన్న బియ్యం సరఫరా , ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా




తెలంగాణ ఆవిర్భవించిందని, వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పంట పండిందని అన్నారు. వానకాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు.ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా (మిగతా 2లో)

# సృజనాత్మక ఒరవడితో.. కళాత్మక "కస్తూర్బా" ప్రతిభ

- రోజుకో వినూత్న కార్యక్రమంతో విద్యార్థుల ప్రజ్ఞా
- కస్తూర్బా విద్యార్థుల సరికొత్త కళ.
- విద్యార్థులను విజ్ఞానవంతులుగా చేస్తున్న గురువులు

సూర్య, రాయికల్

కాదేదీ కళకు అనర్హం అన్న చందంగా..కస్తూర్బా విద్యాలయ విద్యార్థుల కళ అందరినీ అబ్బుర పరుస్తున్నది.సృజనాత్మక ఒరవడితో కళాత్మకంగా "కస్తూర్బా" విద్యార్థులు ప్రతిభ కనబరుచుతున్నారు.రోజుకో వినూత్న కార్యక్రమంతో విద్యార్థుల ప్రజ్ఞా పాటవాలను కస్తూర్బా విద్యాలయ గురువులు విద్యార్థులను సరికొత్త కళకారులుగా తీర్చిదిద్దుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. (వివరాలు 2లో)

## ఐఐటి జేఈఈ మెయిన్స్- 2025 ఫలితాలలో

# "అల్ఫోర్స్"కు ర్యాంకుల పంట

సూర్య కరీంనగర్ ప్రతినిధి




ఐఐటి జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయస్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని చైర్మెన్ అల్ఫోర్స్" విద్యాసంస్థల చైర్మన్ డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు.ఐఐటి జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాల సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్. శరణ్య 49 వ ర్యాంకుతో అత్యున్నత స్థానంలో నిలువగా, పి. శ్రీహర్ష 244 వ ర్యాంకు, ఎన్. అనిరూద్ సాయి 272, డి. విశాల్ 329, జె. వామిక 350, టి. ప్రణతి 456, ఇ. అంకిత్ సాయి 574 ,బి. అదిత్యా 630, టి. షివాత్మిక 646, వి. హృషికేష్ 703, (మిగతా 2లో)






# సృజనాత్మక ఒరవడితో.. కళాత్మక "కస్తూర్బా" ప్రతిభ

**- రోజుకో వినూత్న కార్యక్రమంతో విద్యార్థుల ప్రజ్ఞా - కస్తూర్బా విద్యార్థుల సరికొత్త కళ**

**- విద్యార్థులను విజ్ఞానవంతులుగా చేస్తున్న గురువులు**

**సూర్య, రాయికల్**



కాదేదీ కళకు అనర్హం అన్న చందంగా..కస్తూర్బా విద్యాలయ విద్యార్థుల కళ అందరినీ అబ్బుర పరుస్తున్నది.సృజనాత్మక ఒరవడితో కళాత్మకంగా "కస్తూర్బా" విద్యార్థులు ప్రతిభ కనబరుచుతున్నారు. రోజుకో వినూత్న కార్యక్రమంతో విద్యార్థుల ప్రజ్ఞా పాటవాలను కస్తూర్బా విద్యాలయ గురువులు విద్యార్థులను సరికొత్త కళకారులుగా తీర్చిదిద్దుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. వెనుకబడిన తరగతుల నుండి,ప్రతికూల పరిస్థితుల నుండి విద్యాభ్యాసం కోసం వచ్చిన విద్యార్థినిలను వివిధ రంగాల్లో నిష్ణాసితులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.దీనిలో భాగంగానే ఆరు నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థినిల కోసం గత రెండు రోజుల నుండి కస్తూర్బా విద్యాలయాల్లో వివిధ రకాల నూతన కళాత్మక కార్యక్రమాలు చేపడుతున్నారు. రోజుకో కార్యక్రమంతో ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం సంబంధిత కస్తూర్బా విద్యాలయాల్లోని గురువులు విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తూ కళాత్మక సృజనాత్మక కళలను వెలికితీస్తున్నారు.రాయికల్ మండలంలోని ఉప్పుమడుగు కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థులు రోజుకో వినూత్న కార్యక్రమం లో భాగంగా పాఠశాలలో వివిధ రకాల కళలను ప్రదర్శిస్తూ అందరిని ఆకట్టుకుంటున్నారు. వారం రోజుల వినూత్న కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు పాఠశాల ప్రణాళిక సిద్ధం చేయడం, రెండవ రోజు వివిధ భాషలలో కథలు రాయడం,మూడవ రోజు స్పోకెన్ ఇంగ్లీష్ లో భాగంగా తమకు నచ్చిన అంశాలు వ్రాయడం, నచ్చిన ఉపాధ్యాయుల గూర్చి తెలపడం, నాలుగవ రోజు తాము ఎంచుకున్న లక్ష్యాలను తల్లిదండ్రులకు తెలియజేయడం, అలాగే స్కూల్ మ్యాగ జాయిన్ రూపొందించడం ఐదవ రోజు కస్తూర్బా విజయం కార్యక్రమం ద్వారా కస్తూర్బా లో చదివిన వారి విజయ గాథలు వివరించడం,ఆరవ రోజు జీవన విధానం నైపుణ్యాల గూర్చి వివరించడం,సామాజిక రుగ్మతల గూర్చి వివరించడం,బాల్య వివాహాలను నిర్మూలించడం వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులను చైతన్య పరచడం వంటివి పాఠశాలలలో నిర్వహించడం జరుగుతుంది.

**గురువుల ప్రత్యేక శిక్షణ.. విద్యార్థుల్లో కళా నైపుణ్యత**

కస్తూర్బా గాంధి విద్యాలయ గురువులు విద్యార్థులను తమ స్వంత పిల్లల భావించి,వారి ఎదుగుదలకు కృషి చేస్తున్నారు.ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ,వారి లో దాగివున్న సృజనాత్మక కళలను వెలికి తీస్తున్నారు.దీంతో మండల,జిల్లా,రాష్ట్ర స్థాయిల్లో రాణిస్తూ పాఠశాల ఖ్యాతిని చాటుతున్నారు.మగ పిల్లలకు దీటుగా సమాజంలో రాణించే విధంగా విద్యార్థినిలను తీర్చి దిద్దుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.



# రైతుల భూములకు పూర్తి భరోసా

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య, హుజురాబాద్**



రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని సిటి సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో భూ భారతి పై రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం) - 2025 పై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూ భారతి చట్టం ద్వారా లభించనుందని అన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టాలు ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. గతంలో తహశీల్దార్ పరిష్కరించే చిన్న చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని, వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూ భారతి ద్వారా కింది స్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీని వల్ల భూమికి సంబంధించిన చిన్న సమస్యలు మండల స్థాయి లో సత్వరం పరిష్కారం అవుతాయని తెలిపారు. ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ పొందుప రచాలని, దీని వల్ల ఏ సమస్యకు ఏ మాడ్యూల్ లో దరఖాస్తు చేయాలో అర్థం కాకుండా ఉండేదని అన్నారు. భూ భారతిలో 4 మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని తెలిపారు. ధరణిలో సవరణకు, సమస్యల పరిష్కారానికి, కింది స్థాయి అధికారులకు ఎటువంటి అధికారాలు లేనందున వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ లో ఉండేవని, ఆరు నెలల క్రితం అధికారాలు విభజించడం ద్వారా సమస్యలు త్వరగా పరిష్కారం అవుతున్నాయని అన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని తెలిపారు. భూ భారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతో మంది మేధావులు, అధికారులు భూ భారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, తహశీల్దార్ కె. కనకయ్య, ఎంపిడివో తూర్పాటి సునీత, ఏవో భూమి రెడ్డి, ఎంపీఓ సాగి సతీష్ కుమార్, డిప్యూటి తహశీల్దార్ నవాజ్, ఆర్ఐ లు రంజిత్ రెడ్డి, శేఖర్, ఏఈవో సతీష్ రెడ్డి, పలువురు అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

**ఈత సరదా విషాదంగా మారకూడదు**

# తల్లిదండ్రులు పిల్లలపై జాగ్రత్త వహించాలి

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**

వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి చెరువులు ,కాలువల వద్దకు ఈతకు వెళ్లి ప్రమాదాల బారిన పడుతుంటారని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ఈత సరదా ప్రాణ సంకటంగా మారి కుటుంబాలలో విషాదం నింపే అవకాశం ఉన్నందున ఇట్టి క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతుండటం వలన అందరూ ఇట్టి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా విషాదంగా మారకూడదు అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈత ను నేర్చుకునే వారు వారి బంధువులు, తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యముగా తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగినట్లయితే పిల్లల ప్రాణానికి ప్రమాదమని ఇట్టి విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లలను యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.



## ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని , దీనికి అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు.భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని అన్నారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు.13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు.నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో యాసంగి పంట సీజన్ లో 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని, వీటిలో సన్న రకం ధాన్యం 1.5 లక్షల మెట్రిక్ టన్నులు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 300 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు ఓపెన్ చేశామని, అవసరమైన టార్పాలిన్ కవర్, గన్ని బ్యాగులు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, ఇతర పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో రైస్ మిల్లర్లతో కూడా ఎటువంటి సమస్యలు లేవని 100 మంది రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ లతో సిద్ధంగా ఉన్నారని, రైస్ స్టోరేజి, మిల్లింగ్ కు ఎటువంటి సమస్య లేదని అన్నారు. కోనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అవసరమైన శిక్షణ అందించామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా సహాకార అధికారి శ్రీమాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**ఐఐటి జేఈఈ మెయిన్స్- 2025 ఫలితాలలో**

## "అల్ఫోర్స్"కు ర్యాంకుల పంట

(మొదటి పేజీ తరువాయి)

మహ్మట్అబ్దులాక్ 968, పవార్ జేత్పాల్ 1056 .అక్షిత 1148, విశాల్ 1270, బి.ధనుష్ 1298, ఏ.అనిరుధ్ 1343, టి. శివాని 1378, అర్.సుమిత్ కుమార్ 1637, డి.కార్తిక్ రెడ్డి 1826, మహ్మద్ అబ్దుల్ జీషన్ 1989, బి. విష్ణు 2000, వ ర్యాంకులు సాధించి అల్ఫోర్స్ కీర్తిని మరింత ఇనుమడింపజేశారని అన్నారు.1000 లోపు - 11 ర్యాంకులు, 2000 లోపు - 21 ర్యాంకులు, 5000 లోపు - 40 ర్యాంకులు ర్యాంకులు సాధించగా, 459 మంది విద్యార్థులు ఐఐటి (Adv) పరీక్షకు అర్హత సాధించడం విశేషం. రాబోయే ఐఐటి (Adv) పరీక్ష వ్రాయుటకు ఎంపికైన విద్యార్థులకు అత్యుత్తమ అధ్యాపక బృందముచే కోచింగ్ ఇవ్వబడును. పటిష్ట ప్రణాలికతో విద్యా భోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్టుదల, అహర్నిషల కృషివల్ల అల్ఫోర్స్ ఇంతటి ఘన విజయం సాధించగలిగిందని అన్నారు. రాబోయే ఐఐటి (Ad) పరీక్షలో కూడ మా అల్ఫోర్స్ విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించి ప్రతిష్టాత్మక ఐఐటి లలో సీట్లు సాధిస్తారని అన్నారు. ప్రతి సంవత్సరము IIT,NEET పోటి పరీక్షలలో అల్ఫోర్స్ విద్యార్థులు రాణిస్తున్నందుకు నాకెంతో ఆనందంగా ఉంది.IIT JEE (MAIN) - 2025 ఫలితాలలో జాతీయస్థాయి అత్యున్నత ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ చిన్నారులను, వారి తల్లిదండ్రులను మన. స్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఇంతటి ఘన విజయమునకు తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల దాడులు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామ శివారులో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై సీసీఎస్ పోలీసులు దాడి చేసి 5 గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 17,060/- నగదు,5 మొబైల్స్ స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ యొక్క తనిఖీలో కానిస్టేబుల్ లు రమేష్, వినోద్, ఆఫ్రోజ్ కమలాకర్ పాల్గొన్నారు.

## గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

### - జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజం



**సూర్య రాజన్న సిరిసిల్ల**

గర్భిణులు అన్ని పోషకాలతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజం సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లాలోని ముస్తాబాద్, తంగళ్ళపల్లి, జిల్లెల్లతో పాటు సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ అంగన్వాడి పాఠశాలల్లో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణులకు సామూహిక శ్రీమంతం కార్యక్రమాలతో పాటు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, పోషణ జాతర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీరాజం మాట్లాడుతూ మహిళలు గర్భిణులు అని తెలిసిన వెంటనే అంగన్వాడి కేంద్రంలో పేరు నమోదు చేసుకోవాలని, పోషకాహారం తీసుకోవడంతో పాటు ఆరోగ్య సలహాలు, సూచనలు అంగ న్వాడి టీచర్ ద్వారా తెలుసుకోవాలని చెప్పారు. ప్రకృతిలో ఉన్న అన్ని రకాల రంగులతో కూడిన ఆహార పదార్థాలను మనం తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన అన్ని రకాల ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు శక్తి వనరులు లభిస్తాయని తెలిపారు. సీజన్లో లభించేటువంటి ఆకుకూరలు, పండ్లు, కూరగాయలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. తాజా కూరగాయలను మాత్రమే తీసుకోవడం ద్వారా పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని,వీటితోపాటు విత్తనాలు మొలకలు, శనగలు పెసర్లు చెక్కులు బొబ్బలు, మొక్కజొన్న విత్తనాలు కూడా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అసిస్టెంట్ ప్రొఫెసర్ హిందూజ, అసిస్టెంట్ ప్రొఫెసర్ మాధవి అసిస్టెంట్ ప్రొఫెసర్ సంపత్, జిల్లెళ్ల సూపర్వైజర్ సుస్మిత, సుభాష్ నగర్, ముస్తాబాద్ సూపర్వైజర్ అంజలి,సూపర్వైజర్ దివ్య అంగన్వాడీ టీచర్లు, గర్భవతులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పారదర్శకమైన ప్రతిపక్ష పాత్రను పోషించాలి

### - కేకే మహేందర్ రెడ్డి



**సూర్య సిరిసిల్ల టౌన్**

పోరాడి సాధించుకున్న తెలంగాణను 10 సంవత్సరాలు ఏలిన బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు కళ్ళబొల్లి మాటలు చెప్పి మోసగించిందని సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్రెడ్డి ఆరోపించారు. సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థుల బలిదానంతో పోరాడి సాధించుకున్న తెలంగాణను 10 సంవత్సరాల పాటు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలతో మోసగిస్తూ ఇక్కడి వనరులను దోచుకుపోయారని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన పథకాలను కొనసాగించారే తప్ప కొత్తగా సాధించింది ఏమీ లేదన్నారు. కమిషన్ల కోసం పెద్దపెద్ద ప్రాజెక్టులు చేపట్టి నీళ్ల పాలు చేశారని ఆరోపించారు. సాధించుకున్న తెలంగాణలో దొరల కుటుంబానికి ఉద్యోగాలు ఇచ్చారని మిగతా వర్గాల వారిని విస్మరించారని ఆరోపించారు. హెచ్ సి భూములు అన్యాక్రాంతమవుతున్నాయని కేటీఆర్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. గతంలో ప్రభుత్వ భూములను అమ్మిన ఘనులు కేటీఆర్ అని ఆరోపించారు. ఇప్పటికైనా తప్పుడు ప్రకటనలు మానుకొని ప్రజలు ఇచ్చిన తీర్పును చిరసా వహిస్తూ పారదర్శకమైన ప్రతిపక్ష పాత్ర పోషించాలని కేకే మహేందర్ రెడ్డి హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం నరసయ్య,చొప్పదండి ప్రకాష్, ఆకునూరి బాలరాజు,గోనె ఎల్లప్ప,బొప్ప దేవయ్య, కల్లూరి చందన,గౌతమ్,కుడిక్యాల రవి తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఇటీవలే శ్రీ శిరిడి సాయిబాబా దేవస్థానం,శ్రీ విశ్వనాథుల దేవస్థానం ఆలయ కమిటీ కేకే మహేందర్ రెడ్డి పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## ఎస్సి కార్పొరేషన్ రుణం ఇప్పిస్తా అని చెప్పి మోసం చేసిన వ్యక్తి అరెస్టు, రిమాండ్

### - ఎస్సై కే. శ్రీకాంత్ గౌడ్




**సూర్య, ఇల్లంతకుంట**

మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన అమ్ముల అశోక్ అనే వ్యక్తి ఎస్సీ కార్పొరేషన్ కింద ట్రాక్టర్ ఇప్పిస్తానని మోసం చేసిన కేసులో అరెస్టు చేసి రిమాండ్‌కు శనివారం తరలించినట్లు ఎస్సై కే. శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. వల్లంపట్ల గ్రామానికి చెందిన పెంటల మల్లయ్య వద్ద 2021 సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎవరైనా ట్రాక్టర్ కొనుగోలు చేస్తే రూ. 3,80,000/- సబ్సిడీ ఇప్పిస్తాను నమ్మబలికి పరిచయం ఉన్న ఎస్సి వ్యక్తి పేరు మీద కమర్షియల్ ట్రాక్టర్ కొనుగోలు చేసుకో నాకు చాలా పరిచయాలు ఉన్నాయని లోన్ సబ్సిడీ ఇప్పిస్తా అని అందుకు రూ 50,000ఖర్చు అవుతాయాని చెప్పగా అతని మాటలు నమ్మి పిర్యాదు గ్రామస్తుడు రడం పరుశరామ్ అనునతని పేరు మీద ట్రాక్టర్ కొనుగోలు చేపిస్తాను అని రెండు నెలల తరువాత అమ్ముల అశోక్ జిల్లా పరిశ్రమ కేంద్రం పేరుతో రూ. 2,08,000. సబ్సిడీ మంజూరు అయినట్టు నకిలీ ప్రొసీడింగ్ కాపీ ఇచ్చాడని, అంతే కాకుండా వంతడుపుల గ్రామానికి చెందిన బోయిని పరుశరామ్ అను అతనికి కూడా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ ఇప్పిస్తాను మరొకరికి నకిలీ ప్రొసీడింగ్ కాపీ ఇవ్వగా, ఈ ప్రొసీడింగ్స్ కాపీలు తీసుకొని కలెక్టరేట్ కి వెళ్లి అధికారులను సంప్రదించగా వారు ఈ ప్రొసీడింగ్స్ కాపీలు వారి ఆఫీస్ నుండి మంజూరు చెయ్యలేదని చెప్పడంతో బాధితులు అశోక్ దగ్గరికి వెళ్లి ఇచ్చిన డబ్బులు అడుగగా తిరిగి ఇవ్వనందున పోలీస్ స్టేషన్ లో పిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి ధర్యాప్తు చేసి పెద్ద లింగాపూర్ గ్రామంలో అశోక్‌ను అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు తెలిపారు. ప్రజలను ఎస్సీ, బి సి కార్పొరేషన్ లో రుణాలు ఇప్పిస్తామని చెప్పి మోసాలు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - చందుర్తి సీఐ జి వెంకటేశ్వర్లు



**సూర్య కోనరావుపేట**

రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం రాత్రి కోనరావుపేట మార్తన పేటలో పోలీస్ మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అపరిచితుల నుండి వచ్చే ఎస్ఎంఎస్, ఈమెయిల్స్, వాట్సాప్‌లలో వచ్చే బ్లూ కలర్ లింకులను క్లిక్ చేస్తే మీ మొబైల్‌లోని డాటా మొత్తం సైబర్ నేరగాల్ల చేతుల్లోకి పోతుందని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కి కాల్ చేయాలన్నారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, సీసీ కెమెరాల ఏర్పాటు, రోడ్డు నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని ఒకవేళ ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలను పాటించని మాంసం దుకాణాలు

### - మాంసం విక్రయాల దుకాణాలలో పరిశుభ్రత కనుమరుగు



**సూర్య,ముస్తాబాద్**

మండలంలో చాలా మంది నాన్ వెజ్ ప్రియులకు మాంసం లేనిదే ముద్ద దిగదు. మంచి మేక మాంసం కావాలి. మేకపోతు మాంసం కావాలంటూ కావాల్సింది అడిగి మరీ దగ్గరుండి కొట్టించుకు వెళ్తుంటారు. మాంసం వ్యాపారులు విక్రయాల్లో నిబంధనలు పాటించడం లేదు. జీవాలు ఆరోగ్యమైనవేనా? లేదా? ధ్రువీకరించాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో వారు ఇష్టానుసారంగా విక్రయాలు జరుపుతున్నారు. నిబంధనల ప్రకారం శానిటరీ ఇన్‌స్పెక్టర్, పశు సంవర్ధక శాఖ వైద్యుడు పరిశీలించాలి. వీరి పర్యవేక్షణలో వధించిన మాంసంపై ముద్ర (రౌండ్ సీల్) వేసినది మాత్రమే విక్రయించాల్సి ఉంటుంది. ఆదివారం వస్తే చాలు క్వింటాళ్ల కొద్దీ మాంసం అమ్మకాలు జరుగుతుంటాయి. కానీ అధికారులు ఎక్కడా తనిఖీలు చేయట్లేదు. దీంతో విచ్చలవిడిగా మాంసం విక్రయాలు జరుగుతున్నాయి. సగానికిపైగా వ్యాపారులు ఇళ్లు, దుకాణాల వద్దనే వధిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. అంతేకాకుండా రోగాల బారినపడినవి, వయసు పైబడిన వాటిని కూడా వధించి విక్రయాలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. కాలనీల్లోని ఇళ్ల మధ్య ఈ తంతు జరుపుతుండటంతో అపరిశుభ్రతతో పాటు దుర్వాసన భరించలేకపోతున్నట్లు స్థానికులు వాపోతున్నారు. నిబంధనలను పాటించి తగు చర్యలు తీసుకోవాలని,మాంసం విక్రయాల గుడారాలకు సరియైన పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని అంటున్నారు.

## కష్టజీవుల కార్మికులారా ఏకంకండి

### - సిఐటియు పిలుపు

**సూర్య బోయినపల్లి**



మండలం రత్నంపేటలో మేడే దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో కష్టజీవుల ఎర్రజెండాను ఎగరవేయడం జరుగుతుంది. మండలంలో కార్మికులు హమాలీ, భవన నిర్మాణ కార్మికులు, మహిళా బీడీ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, సన్న కారు చిన్న కారు రైతులు, ఉపాధి హామీ కూలీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు తదితర రంగాల కష్టజీవులు అందరూ ఈ కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేయాలని మండల సిఐటియు కన్వీనర్ గురజాల శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రత్నంపేట హమాలీ కార్మికులు గడ్డి మహిపాల్, గడ్డి శ్రీధర్ చిలువేని రాజు, హరి కిషన్, గడ్డి అనిల్, ర్యగాల కనకయ్య, ర్యాగాల లచ్చయ్య, కుంభం రవి తదితరులు పాల్గొన్నారు.

## యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులుగా కొక్కు దేవేందర్ యాదవ్

**సూర్య గంభీరావుపేట**



యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులుగా గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన కొక్కు దేవేందర్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం హైదరాబాదులో యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాముల యాదవ్ నియామక పత్రం అందజేశారు. అనంతరం కొక్కు దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ, జాతీయ రాష్ట్ర నాయకులు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా యాదవుల హక్కుల కోసం పోరాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పాండ్ యాదవ్, దూది మెట్ల బాలరాజు యాదవ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, ముడేతుల మల్లేష్ యాదవ్, కృష్ణ కాంత్ యాదవ్, శ్రవణ్ యాదవ్, అనూష్ యాదవ్, అన్వేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

ఆదివారం 20 ఏప్రిల్ 2025



## అర్హులందరికీ వాక్సిన్ వేయించి లక్ష్యాన్ని వంద శాతం సాధించాలి

**- డిస్ట్రిక్ టాస్కోర్స్ కమిటీ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అర్హులందరికి వాక్సిన్ వేయించి లక్ష్యాన్ని వంద శాతం సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత అన్నారు.జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత ఆధ్వర్యంలో శనివారం డిస్టిక్ టాస్క్ ఫోర్స్ కమిటి మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 0-5 సంవత్స రాలు వయసు కలిగిన పిల్లలందరికీ నిరంత రంగా జరిగే వ్యాధినిరోధక టీకాల కార్యక్ర మంలో ఒకటి కానీ అంతకంటే ఎక్కువ డోసులు వేసు కోకుండా, వివిధ కారణాలతో తప్పిపోయిన పిల్లలకు, గర్భిణీలకు ప్రత్యేకంగా ఈ ఏప్రిల్, మే, జూన్ మాసాలలో 21 నుండి 28 వ తేదీలలో వీరిని గుర్తించి వారికి మిస్ అయిన టీకాలు వేయించడం జరుగుతుంది అన్నారు. వివిధ శాఖల అధికారులు సిబ్బంది అందరూ సమన్వ యంతో పనిచేసి ఆదేశించారు.గ్రామ స్థాయిలో



గ్రామ సమాఖ్య సభ్యులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, పట్టణాలలో మెప్మా రిసోర్స్ పర్సన్స్, అంగన్వాడి కార్యకర్తలు, స్థానిక ఆశా కార్యకర్తలు, ఎ.ఎన్.యం. అందరు సమావేశమై తప్పిపోయిన, పిల్లల డ్యూ లిస్టు తయారు చేసు కొని ఒకరితో ఒకరు సమన్వయంతో పనిచేయా లని తెలిపారు. వలసకూలీలు, చిరు వీది వ్యాపా రులు, వెనుకబడిన ప్రాంత ప్రజల పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. అదే మాదిరి గా పంచాయతీ సెక్రటరీలు ప్రజలలో ఈ కార్య క్రమం గూర్చి విస్తృతమైన ప్రచారం చేస్తూ ప్రజలలో అవగాహన కల్పించాలని, విద్యాశాఖ అధికారి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆదేశించడం జరిగింది. అంగన్వాడి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో చురు కుగా పాల్గొని తమ పరిధిలో ఉన్న పిల్లలు గర్భి ణీలు అందరికీ 100 శాతం వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని, ఈ తేదీలలో అంగన్వాడీ కార్యకర్తలకు ఎలాంటి సమావేశాలు నిర్వహించ కుండ చూడాలని జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్‌ను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సమయుద్దీన్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ఎ శ్రీనివాస్, డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ డాక్టర్ అతుల్, జిల్లా పంచాయతీ అధికారి మదన్మోహన్, జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి నరేష్, అన్ని జిల్లా కార్యాలయాల అధికారులు, మునిసిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## విద్యారంగ సంస్కరణలు పాఠశాలల మూసివేతకు దారి తీయకూడదు

**- డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి లింగారెడ్డి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

విద్యారంగ సంస్కరణల పేరుతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే విధానాన్ని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి అన్నారు. జగిత్యాలలోని డిటిఎఫ్ జిల్లా కార్యాల యంలో శనివారం జరిగిన వార్షిక కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి నరేందర్ వార్షిక నివేదికను సమర్పించారు. ఈ సందర్భం గా లింగారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో విద్యారంగం క్షీణించినప్పటికీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సంస్కరణల పేరుతో పాఠశాలలను మూసివేతకు ప్రయత్నించడం సరికాదన్నారు. విద్యార్థుల సంఖ్య తగ్గుతుందనే సాకుతో మండలానికి కేవలం ఐదు ప్రాథమిక



పాఠశాలలు,మూడు ఉన్నత పాఠశాలలు, మాత్రమే ఉండేలా విద్యా కమిషన్ చర్యలు తీసుకోవడం విచారకరమన్నారు. డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి మాట్లాడుతూ పెండిం గ్లో ఉన్న డిఎలు,పిఆర్సిని, హెల్త్ కార్డులను, బకాయిలను, చెల్లించుటలో నిర్లక్ష్యం వ్యవహరి స్తుందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ పి.ఈశ్వర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, సంపత్, గంగరాజ్, రజాక్, రాజేందర్,పద్మ, మండల కమిటీ సభ్యులు పద్మనాభం, నాగభూషణం, శంకరయ్య, శ్రీని వాస్, హరికృష్ణలు పాల్గొన్నారు. తదనంతరం డిటిఎఫ్ జిల్లా కమిటీని ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి బి శ్యామ్, ఎన్నికల పరిశీల కులుగా ఏ. సదానందం రాష్ట్ర కౌన్సిలర్ వ్యవహరించి డిటిఎఫ్ జగిత్యాల జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నం రామ్ రెడ్డి, ఉపాధ్య క్షులుగా దాశెట్టి రవీందర్ రెడ్డి,ఇంద్రాల రామే శ్వర్, పి పద్మ,ప్రధాన కార్యదర్శిగా ఎ నరేందర్, కార్యదర్శులుగా మొగిలి గంగారాజం,నీలం సంపత్, గడప రాజేందర్,గట్ల సంతోష్, రాష్ట్ర కౌన్సిలర్గా అబ్దుల్ రజాక్,బి లతాదేవి,ఆర్ నామ్దేవ్, ఆడిట్ కమిటీ కన్వీనర్గా వి.రవీందర్ రెడ్డి,సభ్యులుగా సయ్యద్ ముజాబీర్,ఎన్ హరికృష్ణ లు ఎన్నికయ్యారు.

## ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ ఆదేశా ల మేరకు కోరుట్ల పట్టణం లోని కిరాణా దుకాణాలు, టిఫిన్ సెంటర్లు మరియు ఇతర దుకాణాలలో అకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్‌ను స్వాధీనం పరుచుకొని సుమా రుగా 6800/- రూపాయలు జరిమానాలు విధించడం జరిగింది.దీనిని ఉదేశించి మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నిషేధించాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది అని ఆయన తెలపడం జరిగింది. వ్యాపార కార్యకలాపాలతో వెలు వడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో SWM-2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడును.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలె అశోక్, జగదీష్ మున్సిపల్ సిబ్బంది, జవాన్లు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ

**సూర్య గొల్లపల్లి**




మండలంలోని రాఘవ పట్నం గ్రామంలో శనివా రం 300లకి పైగా ఆవులు, ఎద్దు, గేదెలు, దూడలకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమం ఈ నెల 15 వ తేదీన ప్రారంభమై మే 15 వ తేదీ వరకు గొల్లపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో కొనసాగుతుంది. ఈ కార్యక్రమం జిల్లా పశువైద్య పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణు గోపాల్ రావు ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఆయన వాక్సినేషన్‌కి సంబం ధించిన నియమాలను కచ్చితం గా పాటించాలని వాక్సిన్ కోల్డ్ చైన్ మెయింటైన్ చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డైరీ ఫార్మ్ ఫార్మర్స్ వెంగలదాసు మల్లేశం, కాసారపు అరవింద్ గౌడ్, పశు వైద్యధికారి డాక్టర్ రవీందర్, లివస్టాక్ అసిస్టెంట్ సంధ్య, స్టాఫ్ నర్సయ్య, రవీందర్, శ్రీకాంత్, నిశాంత్, రమేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో విద్యుత్ శాఖ ఆర్థిక సహాయం

**సూర్య- కోరుట్ల రూరల్**

మండలంలోని సర్పరాజుపూర్ గ్రామానికి చెందిన కొక్కు నడిపి గంగారం క్రితం విద్యుత్తు షాక్‌తో మృతి చెందగా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని ఉద్దేశంతో అధికారులతో మాట్లాడి ఐదు లక్షల రూపాయల



చెక్‌ను విద్యుత్ అధికారులతో కలిసి వారి కుటుంబానికి ఇప్పించి పేదల పాలిట పెన్నిధిగా మానవత వాదిగా నిలిచారు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులు ఐకెపి కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

**- ఎమ్మెల్యే సంజయ్**

**సూర్య-కోరుట్ల రూరల్**



మండలంలోని అయిలాపూర్, ధర్మారం, కల్లూర్, సర్పరాజ పూర్, మోహన్ రావు పేట్, వెంకటపూర్,మాదాపూర్, గ్రామాల్లో ఐకేపీ,ప్యాక్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అధికారులతో కలిసి ప్రారంభి ంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వ మద్దతు ధరతో విక్రయించుకోవాలన్నారు, మోసపూరిత మాటలతో దళారుల ముసుగులో పడి రైతులు మోసపోవద్దని ఐకెపి కొను గోలు కేంద్రాలను రైతుల వినియోగించుకోవాలని నాణ్యమైన ధరలకు పండించిన పంటలను కొనుగోలు కేంద్రాలకు చేరవేయాలని ఎమ్మెల్యే రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేష్, వ్యవసాయ శాఖ అధికారులుబిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖానను సందర్శించిన జిల్లా వైద్యాధికారి

**సూర్య - కథలాపూర్**



మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను శనివారం జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్, ఇమ్యూనైజెషన్ అధికారులు అతుల్,శ్రీనివాస్‌లు సందర్శిం చారు. శుక్రవారం సాయం త్రం దవాఖానలో విద్యుత్ ఘాతం సంభవించి వ్యాక్సిన్ వాయల్స్, వ్యాక్సిన్ క్యారియర్, రిఫ్రిజిరేటర్, ఎలక్ట్రికల్ ఫర్నిచర్, ఇన్వర్టర్ బ్యాటరీలు దగ్ధం ఐన గదిని పరిశీలించి జరి గిన నష్టాన్ని అంచనా వేశారు. నివేదికనుపై అధికారులకు నివేదిస్తామని జిల్లా వైద్యాధికారి పేర్కొన్నారు.ఆనంతరం దవాఖాన గదులను పరిశీలిం చారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, వెలిచాల సత్యనారాయణ, జిల్లా ఉపా వైద్యాధికారి శ్రీనివాస్, మండల వైద్యాధికారి సింధుజ, కోరుట్ల దవాఖాన ఆర్ ఎం వో వినోద్, హెచ్ ఎస్ వి శ్రీధర్,అగ్నిమాపక అధికారులు, విద్యుత్ అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం

**సూర్య బీర్పూర్**



బీర్పూర్‌లో మండ లం ముఖ్య నాయ కులు గ్రామ కో ఆర్డినేటర్లతో జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ శనివారం సమావేశం ఏర్పాటు చేసి పార్టీ రజతోత్సవ సమావేశం గురించి దిశా నిర్దేశం చేశారు. అనంత రం మహిళలు, నాయకులతో కలిసి వాల్ పోస్టర్‌ను అతికించడం జరిగిం ది. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షుడు సుమన్ గౌడ్, మాజీ జడ్పీటీసీ రమణ, సింగిల్ విండో డైరెక్టర్లు రాములు, సతీష్, నాయకులు రామచంద్రం, కిషన్, నారపాక రవీందర్, శేఖర్, రామయ్య, మల్లు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య పెగడపల్లి**



మండలంలోని బతికపల్లి, నంచర్ల, మద్దులపల్లి ఐతుపల్లి, రాంభద్రుని పల్లి, లాగలమర్రి, పెగడపల్లి గ్రామాల్లో శనివారం ఐకెపి, సహ కార సంఘాల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభం చేశా రు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతుల దళారులను మోసపోవ ద్దని, రైతుల కోసమే కొనుగోలు కేంద్రలు ప్రభుత్వం ప్రారంభించిందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నంచర్ల విండో చైర్మన్ మంత్రి వేణుగోపాల్, ఏపిఎం సమత, మార్కెట్ డైరెక్టర్లు చెట్ల కిషన్, భాస్కర్, అంజయ్య నాయక్ లక్ష్మీరాజం, అంజయ్య, శ్రీనివాస్ గౌడ్, గంగరాజం తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ - భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు**

**- భూభారతి చట్టంలో రెండంచల అప్పీల్ వ్యవస్థ**

**- భూభారతి అవగాహన కార్యక్రమంలో కలెక్టర్‌తో కలసి పాల్గొన్న ప్రభుత్వ విప్**

**సూర్య ధర్మారం**

ధర్మారం మండలంలోని నంది మేడారం రైతు ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి తో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం ధర్మారం మండలంలోని నంది మేడారం రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణులతో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు భూ భారతి చట్టాన్ని ముఖ్య మంత్రి లాంఛనంగా ప్రారంభించి అమలులోకి తీసుకొని వచ్చారని అన్నారు. భూ భారతి చట్టంలో అంశాలను రైతులకు చేర వేయాలనే ఉద్దేశంతో మండల కేంద్రాలలో అవగాహన సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. సామాన్య ప్రజలకు మేలు జరిగే విధంగా భూ భారతి చట్టం తయారు చేయడం జరిగిందని అన్నారు.గతంలో ధరణి కారణంగా రిజిస్ట్రేషన్ చేసుకోకుండా సాదా బైనామా కొనుగోలు చేసిన



భూములకు సమస్యలు వచ్చాయని, ఎటువంటి సమస్యలు అన్నింటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొని వచ్చిందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం గ్రామంలో ప్రతి సంవత్సరం సవరించిన భూ రికార్డులను ఎప్పటికప్పుడు హక్కు దారుల వివరాలను ప్రదర్శిస్తారని తెలిపారు. భూ హక్కులు ప్రజలకు అందే విధంగా ఈ చట్టం ప్రవేశం పెట్టామని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయంపై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. అనంతరం ధర్మారం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల బేస్మెంట్ పూర్తి చేసుకున్న లబ్ధిదారుల పులిపాక మల్లమ్మకి లక్ష రూపాయలు చెక్కును ప్రభుత్వ విప్, కలెక్టర్ అందించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ధర్మారం తహసిల్దార్ వకీల్, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రెప్యూటెడ్ జూనియర్ కళాశాల ఎంపిక కోసం దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

2025-26 సంవత్సరానికి రెప్యూటెడ్ (కార్పొరేట్) జూనియర్ కళాశాల స్కీం క్రింద నమోదు చేసుకొనుటకు జూనియర్ కళాశాలలు ఆన్ లైన్ లో ఏప్రిల్ 30 లోపు రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ శనివారం తెలిపారు.2025-26 విద్యా సంవత్సరమునకు కార్పోరేట్ జూనియర్ కళాశాలల స్కీం క్రింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగులు, ఈబీసీ విద్యార్థిని, విద్యార్థులకు ప్రైవేట్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు కల్పించుటకు గాను, పెద్దపల్లి జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల నుండి రెప్యూటెడ్ జూనియర్ కళాశాలలను నూతనముగా ఎంపిక చేయుటకు రెసిడెన్సియల్ వసతి కలిగిన, విద్యా బోధన లో ఉన్నత ప్రమాణాలు కలిగి, కాంపిటేటివ్ పరిక్షలలో ఎక్కువ సంఖ్య ఉత్తీర్ణతా శాతము కల్గినటువంటి జూనియర్ కళాశాలల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందన్నారు. ఆసక్తి గల కళాశాలలు తమ కళాశాలల యొక్క 5 సంవత్సరాలకు సంబంధించిన అకాడమిక్ ప్రొఫైల్ తో పాటుగా ఈ-పాస్ వెబ్ సైట్ (https://telanganaepass.cgg.gov.in) ద్వారా తమ కళాశాలల యొక్క ఈపాస్ యూజర్ ఐడి, పాస్ వర్డ్ తో లాగిన్ అయి ఏప్రిల్ 30 లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, సదరు కళాశాలలు ఆన్ లైన్ లో రిజిస్టర్ చేసుకున్న తరువాత తమ దరఖాస్తులకు కళాశాల యొక్క బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అనుబంధ ధృవీకరణ పత్రం, భవనము, హాస్టల్ వసతి వివరాలు, క్లాసు రూమ్స్, డార్మిటరీ వివరాలు, అకాడమిక్ రికార్డు, (ఇంటర్మీడియట్ రిజల్ట్‌లో కళాశాల ఉత్తీర్ణతా 90 శాతం, మొదటి శ్రేణిలో 50 శాతం ఉత్తీర్ణతా కలిగి ఉండాలి), ఐ.ఐ.టి/జె.ఇ.ఇ./ఎ.ఇ.ఇ.ఇ.ఇ/యంసెట్ కాంపిటేటివ్ పరీక్షలో సాధించిన ఫలితాల వివరాలు, ఫ్యాకల్టి వివరాలు (సీనియారిటి వివరాలు), కళాశాల యొక్క ల్యాబ్, లైబ్రరీ వివరాలను జతచేసి మే 1 సాయంత్రం 5 గంటలలోగా పెద్దపల్లి సమీ కృత జిల్లా కలెక్టరేట్‌లో ఉన్న షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని అన్నారు.ఎంపిక కాబడిన కళాశాలలో చదువుచున్న విద్యార్థులకు ట్యూషన్ ఫీజు క్రింద ప్రతి విద్యార్థికి 35 వేల రూపాయలు, ప్రతి విద్యార్థికి పాకెట్ మనీ క్రింద 3 వేల రూపాయలు ప్రతి సంవత్సరం మంజూరు చేయబడుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి తెలిపారు.

## 24న జాబ్ మేళా

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జల్లాలోని నిరుద్యోగ యువకులకు శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేట్ లిమిటెడ్‌లో ఉద్యోగాలు కల్పించుటకు ఏప్రిల్ 24న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు తెలిపారు.శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేట్ లిమిటెడ్ పెద్దపల్లి సంస్థలో 12 మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, పోస్టులకు(పురుషులు, స్త్రీలు), ఏదైనా డిగ్రీ లేదా ఎంబిఏ ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 25-30 లోపు ఉండాలని తెలిపారు. ఖాళీలు పెద్దపల్లి ప్రాంతములో ఉన్నాయని, వేతనం నెలకు 18500/- ఉంటుందని అన్నారు. ఆసక్తి ఉన్నవారు ఏప్రిల్ 24 న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్‌లతో Room No. 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల, పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9652953759, 8985336947 నందు సంప్రదించాలని తెలిపారు.

## ఈడి కార్యాలయం ఎదుట నిరసనకారుల అరెస్టు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను అక్రమంగా చార్జ్‌షీట్‌లో చేర్చినందుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ వ్యవహారంలో చూపిన విమర్శనీయ వైఖరికి నిరసనగా తెలంగాణ యువజన కాంగ్రెస్ నేతృత్వంలో హైదరాబాద్‌లోని ఈడి కార్యాలయం ఎదుట శనివారం నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకురి అవినాష్ మాట్లాడుతూ సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై అక్రమంగా కేసులు పెట్టడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమేనని అన్నారు. ధర్నా చేస్తున్న యూత్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.

## నిరుపేదలకు అన్నదానం

**సూర్య- సుల్తానాబాద్**



సుల్తానాబాద్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు జనగామ వెంకట ప్రశాంత్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం మీ నేస్తం స్వచంధ సంస్థ అధ్యక్షుడు సామల రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రశాంత రావు జన్మదినం సందర్భంగా పేదలకు ఒక పూట ఆకలి తీర్చాలనే ఉద్దేశ్యంతో నిరుపేదలకు అన్న దానం చేసినట్లు, ప్రశాంత్ రావు ఆయురారోగ్యాలతో మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయన కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీ నేస్తం స్వచంధ సంస్థ సభ్యులు జూపాక కుమార స్వామి, నగునూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎం.సి.పి.ఎఫ్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్

**సూర్య మంథని**




ఏసుక్రీస్తు మరణ పునరుత్థానమును ఆయన ప్రేమను చాటి చెబుతూ మంథని పట్టణంలో ఎం.సి.పి.ఎఫ్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.సి.పి.ఎఫ్ గౌరవ అధ్యక్షులు ఐతు ఎలీషా, అధ్యక్షులు ఐతు డేవిడ్, ఉపాధ్యక్షులు దైవ కృపాకర్ మాట్లాడుతూ ప్రేమ, సహనం, శాంతికి నిర్వచనం ఏసుక్రీస్తు బోధనలని, క్రీస్తు మానవాళికి ప్రేమ,శాంతిమార్గం చూపిన దేవదూతయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం.సి.పి.ఎఫ్ కార్యదర్శి అశోక్, కోశాధికారి జయరాజ్, కమిటీ సభ్యులు నవీన్, సుదర్శన్, జోసెఫ్, రాజ్ కుమార్, జాన్ వెస్లీ మరియు మంథని, రామగిరి, ముత్తారం, కమాన్పూర్ పాస్టర్లు, అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొని కార్యక్రమము విజయవంతం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలంలోని దూళికట్ట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలోని శనివారం డైట్ విద్యార్థులు ప్రభుత్వం ఆదేశాల మేరకు మూడవ రోజు ఎన్రోల్మెంట్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్‌లో భాగంగా విద్యార్థులు,ఉపాధ్యాయులు,మూత్రశాల సంఖ్య, మౌలిక వసతులు, తరగతి గదుల సంఖ్యను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలు బి.చంద్ర శేఖర్, మిట్టపల్లి యుగేందర్, ఉపాధ్యాయులు శ్రీ శైలం, వెంకట్ రెడ్డి, సిఆర్‌పి లక్ష్మి నారాయణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## "గీట్ల" సేవలు చిరస్మరణీయం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుంద రెడ్డి సేవలు చిరస్మరణీయమని కాల్వ శ్రీరాంపూర్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు కాల్వ వేమారెడ్డి అన్నారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామంలో వేమారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుంద రెడ్డి 11వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలను వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ మాట తప్పని మడమ తిప్పని, ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిన గొప్ప నాయకుడు ముకుంద రెడ్డి అని కొనియాడారు. ముకుంద రెడ్డి హయాంలో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందని, కూనారం గ్రామ సర్పంచిగా, సమితి ప్రెసిడెంట్‌గా, ఎమ్మెల్యేగా ఈ ప్రాంతానికి ఆయన చేసిన సేవలను మరిచి పోలేమన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గుడ్ల సంపత్,గ్రామ అధ్యక్షులు నెదురు రమేష్,జంగిలి రాజేష్,చిర్లంచ రమేష్,కుందేళ్ళ రవి, అనుముల రాజు,కుందేళ్ళ సత్యం,సుంకరి కట్టయ్య,నూనె అశోక్, ప్రణయ్, సదయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### యాసంగి పంట కొనుగోలులో

# రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావం
- ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్‌లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి
- తాలు, తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు
- సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

యాసంగి పంట కొనుగోలు రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్‌తో కలిసి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,సిరిసిల్ల ఇన్చార్జ్ ఆర్డిఓ రాధాబాయితో కలిసి ఇల్లంత కుంట తహసిల్దార్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని, వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పంట పండిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్‌లు, పౌర



సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొత్తం 241 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని, మొత్తం 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించనున్నామని తెలిపారు. జిల్లాల 36 బాయిల్డ్ రైస్ మిల్లులు ఉండగా, ఒక్కరు మాత్రమే బ్యాంక్ గ్యారంటీ ఇచ్చారని, మిగతావారు ఇచ్చేలా ఏర్పాటు చేస్తున్నామని అధికారులు తెలిపారు. రైస్ మిల్లర్లు ముందుకు రాకపోతే ప్రత్యామ్నాయంగా గోదాములలో రైతుల ధాన్యం నిలువ చేస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ జిల్లా నీటి పారుదల శాఖ అధికారి అమరేందర్ రెడ్డి, అధికారులు కిషోర్, మిషన్ భగీరథ అధికారులు జానకి, శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, డిఎం రజిత తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి

**సూర్య, గంగాధర**



రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలోనే రైతులు ధాన్యము అమ్మి మద్దతు ధర పొందాలని గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మండలం లోని ముప్పిడిపల్లి, కోట్లనరసింహులపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. చొప్పదండి నియోజకవర్గం లోని రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలులో సమస్యలు ఏర్పడితే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. తప్ప,తాలు లేకుండా రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకు వచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, దోర్నాల శ్రీనివాసరెడ్డి, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్ర పటానికి పాలాభిషేకం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం ఎస్డిఎఫ్ & డిఎంఎఫ్టీ నిధుల ద్వారా 1.50 కోట్ల రూపాయలు మంజూరు చేసిన శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చిత్ర పటానికి మండల కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందులో నుండి చొప్పదండి పట్టణానికి 1 కోటి రూపాయల నిధులు కేటాయించి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని కొనియాడారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, మాజీ కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, నాయకులు ముద్దం తిరుపతి, గుర్రం రమేష్ గౌడ్, కదారి శంకర్, మావురపు రాములు, ఈర్ల స్వామి, పత్తిపాక నరేష్, పెరుమాండ్ల రవీందర్, గుంటి స్వరూప, పెద్ది రాజేందర్, తోడేటి డేవిడ్, సోమిడి శ్రీనివాస్, పొలూరి ప్రసాద్, కనుమల్ల రాజశేఖర్, చాంద్ పాషా, యామ తిరుపతి, నూనె చందు, బండారి రాజేష్, జహంగీర్, చీకట్ల గంగరాజు, గుర్రం రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలి

- గంగపుత్ర భీష్మ క్రికెట్ ట్రోఫీ ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య, జగిత్యాల**

జగిత్యాల పట్టణంలో గీత విద్యాలయం గ్రౌండ్ లో జగిత్యాల జిల్లా గంగపుత్ర భీష్మ క్రికెట్ ట్రోఫీ 2025 జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ శనివారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం, ఐకమత్యం,స్నేహ భావాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజం అని



ప్రతి ఒక్కరు క్రీడల్లో పాల్గొనాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,నాయకులు అరవింద్, ఆరుముల్ల పవన్, జుంబర్తి రాజ్ కుమార్, తిరుపతి, వద్ది రామ్మోహన్ రావు, గుర్రం రాము,కొలగాని సత్యం, రాజేశం, నాంపల్లి రెడ్డి, ప్రశాంత్ రావు, ప్రవీణ్,రవి వర్మ,రాకేష్,గంగ పుత్ర సంఘం నాయకులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఎగ్జిబిషన్ లో కృష్ణవేణికి ప్రథమ బహుమతి

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శనివారం హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్ లో జరిగిన స్వచ్ఛ ఎగ్జిబిషన్‌లో హుజురాబాద్ పట్టణానికి చెందిన కృష్ణవేణి హైస్కూల్ విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్ కు ప్రథమ బహుమతి లభించింది. ఈ ఎగ్జిబిషన్‌లో తడి చెత్త, పొడి చెత్త సేకరణ, పర్యావరణ పరిరక్షణపై సుమారు 150 పైగా ఎగ్జిబిట్లు విద్యార్థులు ప్రదర్శించారు. ద్వితీయ బహుమతి ఎంజెపి పాఠశాల సైదాపూర్ విద్యార్థులకు, తృతీయ బహుమతి జెడ్పిహెచ్ఎస్ పెద్ద పాపయ్యపల్లి, నాలుగవ బహుమతి శ్రీ కాకతీయ హైస్కూల్ విద్యార్థులకు, ఐదవ బహుమతి జెడ్పిఎస్ బాలికల పాఠశాల విద్యార్థినీలకు, ఆరవ బహుమతి హుజురాబాద్ విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాల విద్యార్థులకు, ఏడవ బహుమతి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల హుజురాబాద్ విద్యార్థులకు లభించిందని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. పారిశుద్ధ్య విధులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్.లక్ష్మీ,బొరగాల రేణుక,మోరె అంజయ్య,కె. కుమార్, పారిశుద్ధ్య కార్మికులను సన్మానించినట్లు ఆయన తెలిపారు.

## JEE MAINS-2025 ఫలితాలలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ప్రభంజనం

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

JEE MAINS-2025 ఫలితాలలో జాతీయ స్థాయిలో మా శ్రీ చైతన్య విద్యార్థుల అద్భుత ర్యాంకులు సాధించారని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల చైర్మన్ రమేష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యం.రోహిత్ 17, టి.కుందన్ 814, పి.ఈశ్వర్ ముఖేష్ 1275, యం.అంజలి 2575,బి.అక్షర 299, యం.తరుణ్ 5949, జి.నందిని 7464 ర్యాంకులు, 20,000 లోపు 15 మంది విద్యార్థులు సాధించినందుకు అభినందనలు తెలిపారు. JEE MAINS-2025 పరీక్షకు హాజరు అయిన వారిలో 40% మంది విద్యార్థినీ విద్యార్థులు అడ్వాన్స్‌కు క్వాలిఫై అయినారు అని అన్నారు.



అనునిత్యం పర్యవేక్షణ, జెఇఇ మెయిన్స్ పరీక్ష నిర్వహించే వరకు శ్రీ చైతన్య విద్యార్థులలో ఆత్మస్థైర్యం నింపడం వలన ఈ రోజు ఇంతటి ఘన విజయం సాధించగలిగాం అని అన్నారు. శ్రీ చైతన్య విద్యార్థులు జెఇఇ మెయిన్సా సాధించడంలో తమ సత్తా చాటారు. మా శ్రీ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ప్రతిష్టాత్మక విజయం సాధించారు. సంస్థ స్థాపించిన నాటి నుండి అన్ని పోటీ పరీక్షలలో శ్రీ చైతన్య విద్యార్థులు రాణిస్తున్నందుకు ఆనందం వ్యక్తపరుస్తున్నాము. జెఇఇ మెయిన్స్-2025 లో అత్యున్నత మార్కులు సాధించిన మా శ్రీ చైతన్య ఆణిముత్యాలను,వారి తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా చైర్మన్ రమేశ్ రెడ్డి అభినందించారు. ఈ విజయ సాధనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పడిన మా శ్రీచైతన్య అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి,జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ మల్లారెడ్డి, రాధాకృష్ణ, మోహన్ రావు, ఎజియం శ్రీనివాస్,అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**సూర్య, వీణవంక**

ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సహకారంతో పురేల్లా రాజుకు రూ. 44,000 సిఎంఆర్ఎఫ్ చెక్కును రెడ్డిపల్లి మాజీ గ్రామ అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి,



గ్రామ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలుబాక సదయ్య, అడిగొప్పుల వెంకన్న, ఒడ్డెపల్లి కొమురయ్య, ఇట్టవేనా సంపత్, యూత్ నాయకుడు అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# మానేరు రివర్ ఫ్రంట్ పనులను అడ్డుకునేందుకు కుట్ర

**- బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్**

**సూర్య కరీంనగర్**

మానేరు రివర్ ఫ్రంట్ పనులను ఆపేందుకు బిజెపి, కాంగ్రెస్‌లు కుట్రలు చేస్తున్నాయి అని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ ఆరోపించారు. శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ మానేరు నది కరీంనగర్ ను ఆనుకొని ప్రవహించడం గొప్ప అసెట్.. కరీంనగర్ పర్యాటకంగా అభివృద్ధి చేయాలని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కెటిఆర్, గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్‌లు కృషి చేశారు. 542 కోట్లను మంజూరు చేసి పనులను ప్రారంభించారు అని అన్నారు. బోయినిపల్లి వినోద్ కుమార్, గంగుల కమలాకర్‌ల చొరవతో పనులు సాఫీగా సాగాయి. కాంగ్రెస్ అధికారం లోకి రాగానే అవినీతి జరిగిందని పనులను ఆపారు అని అన్నారు. మానేరు రివర్ ఫ్రంట్ కోసం కేటాయించిన నిధులతో పనులు పూర్తి చేయాలని మాజీ మంత్రి ప్రస్తుత శాసనసభ్యులు గంగుల కమలాకర్ అసెంబ్లీలో గళ మెత్తారు. స్పందించిన కాంగ్రెస్ పాలకులు మళ్లీ పనులను



ప్రారంభించారు. ఇప్పుడు పనులను ఆపేందుకు బిజెపి కుట్రలు చేస్తుంది అని అన్నారు. కరీంన గర్ మాజీ మేయర్ ఊసరవెల్లి సునీల్ రావు కమీషన్ కోసం మానేరు రివర్ ఫ్రంట్ కాంట్రా క్టర్ దగ్గర బ్లాక్ మెయిల్ బెదిరింపులకు పాల్పడు తున్నాడు. కరీంనగర్ మేయర్గా ఆయన చరిత్ర మొత్తం అవినీతిమయమే... మేయర్ పదవి పోయి కలెక్షన్ రాకపోవడంతో ఇప్పుడు మానేర్ రివర్ ఫ్రంట్ పై పడ్డాడు. మానేరు రివర్ ఫ్రంట్ లో అవినీతి జరిగిందంటున్న సునీల్ రావు నువ్వు మేయర్‌గా ఉన్నప్పుడు అవినీతి కనిపించ లేదా అని ప్రశ్నించారు. పదవ తరగతి ఫెయిల్ అయిన సునీల్ రావు మానేరు రివర్ ఫ్రంట్ డిజైన్‌పై మాట్లాడడం విడ్డూరంగా ఉంది అని అన్నారు. సునీల్ రావుకు కరీంనగర్ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే...రివర్ ఫ్రంట్ కోసం...కేంద్ర మంత్రి బండి సహకారంతో మరో 200 కోట్లు అదనంగా తీసుకురావాలి అని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ మున్సిపాలిటీలో 50 స్థానాలకు పైగా బిఆర్ఎస్ కైవసం చేసుకుం టుంది. కరీంనగర్ బల్దియాపై మూడవసారి గులాబీ జెండాను ఎగరేస్తాం అని అన్నారు. ఈ సమావేశంలో నగర బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, నగర బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షౌకత్, కరీంనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నగర బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాజిద్, నగర బిఆర్ఎస్వి అధ్యక్షులు బొంకురి మోహన్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అరె రవి, చేతి చంద్రశేఖర్, రాజ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు నారదాసు వసంతరావు, ఒడ్నాల రాజు, సత్తినేని శ్రీనివాస్, జశ్వంత్, పవన్, చుక్క శ్రీనివాస్, నర్సింగరావు, మహిళా నాయకురాళ్లు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయ కులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఎగ్జిబిషన్‌కు ప్రజల నుండి భారీ స్పందన

**- పర్యావరణంపై వందలాది ఎగ్జిబిట్ల ప్రదర్శన**

**సూర్య, హుజురాబాద్**

ప్రజల్లో పర్యావరణం పై ఆసక్తిని పెంచాలనే ఉద్దేశంతో, స్వచ్ఛత అనేది మన జీవన విధానం లో ఒక భాగంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రారంభ మైన హుజురాబాద్ మునిసిపాలిటీ స్వచ్ఛ ఎగ్జి బిషన్ ప్రజల నుండి విద్యార్థుల నుండి భారీ స్పందన రావడంతో విజయవంతమైంది. శని వారం హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్లో మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛ ఎగ్జిబిషన్‌లో పర్యావరణ పరిరక్షణపై తడి చెత్త పొడి చెత్త సేకరణ పై విద్యార్థులు ప్రజలు సుమారు150 ఎగ్జిబిట్లకు పైగా ప్రదర్శించారు.






మొదట పొడి చెత్త సేకరణ కోసం ప్రతి నెల మొదటి మూడవ శనివారం కొనుగోలు చేసి ప్రతి కిలోకు ఏడు రూపాయల చొప్పున ప్రజలకు అందించాలని తద్వారా చెత్త అనేది ఇంటి పరిసర ప్రాంతాల్లో ఉండకూడదు అని కమిషనర్ సమ్మయ్య ఒక మంచి ఆలోచన చేయగా దాన్ని విశ్వవ్యాప్తం చేయాలని ఉద్దేశంతో ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేశారు. సమాజానికి ఉపయోగపడే ఎగ్జిబిషన్ను విజయవంతం చేయడానికి మున్సి పల్ అధికారులు సిబ్బందితో పాటు ఎంఈఓ శ్రీనివాస్ ట్రస్మా ప్రభుత్వ ఉపాధ్యాయులు అంద రూ శ్రమించి ఒక రూపం తీసుకొని వచ్చారు. కాగా శనివారం ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్లో ఒక్కొక్క ప్రదర్శన ఒక్కొక్క ఆలోచన రేకెత్తే విధంగా ఉంది దీంతో ప్రదర్శన చూడడానికి వచ్చిన ప్రజలు విద్యార్థులు స్ఫూర్తి పొందారు. ఎగ్జిబిషన్ పరిశీలించడానికి వచ్చిన హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ జనార్ధన్ రావు, ఎంవి ఐ కంచ వేణు, కెవికె శాస్త్రవేత్తలు ప్రత్యూష, రెడ్డి ఫైర్ అధికారి శ్రీనివాస్ ఐసిడిఎస్ అధికారులు, మెప్మా అధికారులు, ఆర్పీలు, మున్సిపాలిటీకి చెందిన అన్ని రకాల అధికారులు సిబ్బంది కార్మికులు గత వారం రోజులుగా శ్రమించి విజయవంతం చేశారు. సామాజిక కార్యకర్త నలబాల వేణుగో పాల్ ప్లాస్టిక్ వాడకం తగ్గించుకోవాలని ఎగ్జిబి షన్లో ప్రచారం నిర్వహించారు. ఎగ్జిబిషన్‌కు హాజరైన విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఇతర అధికారులకు భోజన సౌకర్యం కల్పించారు. ప్రజల్లో స్వచ్ఛ ఎగ్జిబిషన్ ద్వారా అవగాహన పెరిగినందుకు కమిషనర్ సమ్మయ్యను పలువురు అభినందించారు.

# కోర విద్యాసంస్థలో గ్రాడ్యుయేషన్ వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ పట్టణంలోని కోర పాఠశా లలో యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యు యేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎస్విజేసి విద్యా సంస్థల చైర్మన్ ఊట్నూరు మహిపాల్ రెడ్డి హాజరై సరస్వతి మాత చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్‌తో పాటు డైరెక్టర్లకు చిన్నారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన స్వాగతం నృత్యం చూపరులను ఆకట్టు కుంది. అదేవిధంగా యూకేజీ చిన్నారులు. వారి విద్యా సంవత్సరంలో వారి అనుభవాలను వివరి స్తూ చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమం అనంతరం చిన్నారులకు సర్టిఫికెట్లతో పాటు తరగతి గ్రూపు చిత్రాన్ని వారికి



బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు మాట్లాడుతూ..కోర విద్యాసంస్థలో యూకేజీ చిన్నారులకు గ్రాడ్యు యేట్ డే వేడుకల కార్యక్రమాన్ని నిర్వహించామ ని, ఈ చిన్నారులు గత మూడు సంవత్సరాల క్రితం మా విద్యాసంస్థల్లో నర్సరీ విద్యను అభ్యసించడానికి వచ్చినప్పుడు చాలా అమాయ కంగా ఏడుస్తూ చిన్నచిన్న అల్లరి చేస్తూ పాఠశా లలో చేరారని, కానీ మూడు సంవత్సరాల తర్వాత వారు ఎంతో నేర్చుకున్నారని, ఇలాంటి వేడుకలకు వారే వాక్యతలుగా ఉంటు న్నారని, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వీరిని తీర్చిదిద్దిన ఎస్ వి జె సి విద్యాసంస్థల ఉపాధ్యా యులకు కృతజ్ఞతలు అభినందనలు చెప్పారు.. అదేవిధంగా ఇలాంటి కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతి విద్యార్థి యొక్క తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి వేడుకలు ద్వారా పిల్లల్లో సృజనాత్మకత అలవడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెసి విద్యా సంస్థల చైర్మన్ ఊట్నూరు మహిపాల్ రెడ్డి తోపాటు, విద్యా సంస్థల డైరెక్టర్లు వరప్రసాద్, సింహాచలం హరికృష్ణ రామ్ రెడ్డి,, వంగల సంతోష్ రెడ్డి, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత అండగా ఉంటా..

**- డాక్టర్ ప్రసన్న హరికృష్ణ**

**- టెట్ అభ్యర్థులకు ఉచిత ఆన్ లైన్ యాప్ ఆవిష్కరణ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్‌లో డాక్టర్ ప్రసన్న హరికృష్ణ ఆధ్వ ర్యంలో రానున్న రోజుల్లో తెలం గాణలో టెట్ పరీక్ష కోసం స్టేట్ ఫేమ్ ఫ్యాకల్టీ చే రూపొందించిన ఆన్లైన్ క్లాసెస్‌కు సంబంధించిన విన్నర్స్ ఆన్లైన్ ఆప్‌ను టెట్ అభ్యర్థుల కోసం ఉచితంగా ప్రారంభించడం జరిగింది. ఈ విన్నర్స్ ఆన్లైన్ ఆప్ రాష్ట్రస్థా యిలో టీచింగ్ చేసే నిపుణుల చేత క్లాసులు చెప్పించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసన్న హరికృష్ణ మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో 33 జిల్లాల్లో గల టెట్ అభ్యర్థులు ఈ ఆప్ ద్వారా 80 లక్షల విలువ చేసే క్లాసులు ఉచితంగా విని సద్వినియోగపరచుకోవాలని అదేవిధం గా అభ్యర్థుల సందేహాలకు సబ్జెక్టు నిపుణులు ఆన్లైన్లో అందుబాటులో ఉంటారని తెలియజేశారు. ఈ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని ఎన్నిసార్లయినా, ఎక్కడినుండయినా క్లాసులు వినొచ్చని తెలిపారు. తాను ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓడిపోయినప్పటికీ నిరుద్యోగుల కోసం నిరం తరం పోరాడుతానని, నిరుద్యోగులకు అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీం ప్రసన్న హరికృష్ణ సభ్యులు, టెట్ అభ్యర్థులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలి..

**- బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం వెదిర గ్రామంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో "సంఘ టన సంరచన" కార్య క్రమంలో భాగంగా బూత్ కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా బిజెపి మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ మాట్లాడుతూ బూత్ కమిటీలు పటిష్టంగా పని చేయాలని స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పార్టీని బూత్ స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిష న్, మాజీ మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి, శక్తి కేంద్రం ఇంచార్జి రాళ్లబండి సత్యనారాయణ రెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షులు మంచి కట్ల మహేష్ అనుపాటి మహేందర్ రెడ్డి,పన్యాల ప్రశాంత్,మచ్చ నాగరాజు, తుమ్మనపల్లి అంజన్న,తుమ్మనపల్లి వేణు, కదర్ల సంతోష్,రాళ్లబండి నరేష్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రం మంజూరు చేయాలని వినతి పత్రం

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండ లంలోని గునుకుల కొండాపూర్‌లోనీ చొక్కాలపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రం మంజూరు కొరకు రైతులు శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముస్కు ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల తహసీల్దార్‌కు వినతిపత్రం పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కొండాపూర్ సెంటర్ లో జాగా లేక వడ్లు పోయడం ఇబ్బందిగా మారింది అని అక్కడ ఉన్న పట్టా భూములు వాళ్ళు మా భూమిలో పోయవద్దని అంటున్నారని ఆవేదన చెందారు. కేంద్రం మంజూరు చేసిన తహసీల్దార్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో చొక్కాల శ్రీశైలం, చొక్కాల శ్రీనివాస్, బాచంటి శ్రీనివాస్, చొక్కాల రవి, గూడెల్లి రాములు, చొక్కాల రాజయ్య, చెరుకు ఆంజనేయులు, చొక్కాల మహేష్, చొక్కాల కొమురయ్య, మల్లయ్య, రవి పాల్గొన్నారు.

# వాకింగ్ ట్రాక్‌కు 18 లక్షల మంజూరు

**- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన వాకర్స్**

**సూర్య చొప్పదండి**



ఇప్పనపల్లి హరికిషన్ ఉన్నత పాఠశాల వాకర్స్ క్రీడా మైదానంలో గల వాకింగ్ ట్రాక్ అభివృద్ధి పనుల కొరకు వాకర్స్ క్లబ్ కమిటీ వారు 11వ వార్డు మాజీ కౌన్సిలర్ వాకర్స్ క్లబ్ సభ్యులు పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ ద్వారా చేసిన విజ్ఞప్తి మేరకు 18 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వాకర్స్ క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే వాకింగ్ ట్రాక్ పనులు ప్రారంభిస్తామని పెరుమండ్ల గంగయ్య గౌడ్ కమిటి సభ్యులకు తెలిపారు.

# స్వచ్ఛత మన జీవన విధానంలో భాగం కావాలి

## - పర్యావరణం అందరి సహకారంతో సాధ్యం - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**

స్వచ్ఛత మన జీవన విధానంలో ఒక భాగం కావాలని, పర్యావరణ పరిరక్షణ అందరి సహకారంతోనే సాధ్యమవుతుందని హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ సాయి రూప గార్డెన్ లో హుజురాబాద్ మున్సిపాలిటి ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛ హుజురాబాద్ ఎగ్జిబిషన్ జరిగింది. ఈ సందర్భంగా వందలాది మంది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, కెవికె శాస్త్రవేత్తలు, మెప్మా మహిళా సంఘాల సమాఖ్యలు పర్యావరణ పరిరక్షణ పై తడి చెత్త, పొడి చెత్త సేకరణ ఇతర అంశాలపై ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ పరిశుభ్రత పట్ల, పర్యావరణం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ వంతు కర్తవ్యంగా ప్రవర్తించాలని అన్నారు. మన చుట్టూ ఉండే వివిధ రకాల చెత్త ను ఎవరో వచ్చి తీయాలని, తీస్తారని కాకుండా స్వచ్ఛందంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకు బాల్యం నుండే పిల్లలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అలవాటు చేయాలని అన్నారు. చిన్నప్పుడు నీతి





కథలు బోధించినట్లుగానే పర్యావరణం పై, పరిశుభ్రత పై పిల్లలకు చెబితే రాబోయే కాలంలో పర్యావరణం చెడిపోదని అన్నారు. హుజురాబాద్ కమిషనర్ సమ్మయ్య పర్యావరణంపై, చెత్త సేకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించి హుజురాబాద్ ను స్వచ్ఛ హుజురాబాద్‌గా మార్చడానికి ప్రయత్నం చేయడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని తమ ప్రాంతంలో అమలు చేయాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పిల్లలకు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించే అవకాశం ఇలాంటి ఎగ్జిబిషన్ల ద్వారా వీలవుతుందని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు స్వచ్ఛత ప్రాముఖ్యతను వివరిస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. కమిషనర్ కెంసారపు సమ్మయ్య మాట్లాడుతూ ఒక మంచి పని సాధించడానికి ఒక్క అడుగు అవసరమని, పర్యావరణాన్ని రక్షించే మహా యజ్ఞంలో హుజురాబాద్ మున్సిపాలిటి ప్రజలు, ఉద్యోగుల సహకారంతో ఉద్యమంలో తీసుకున్నామని అన్నారు. మొదటి అడుగు ఫలిస్తే మరెన్నో అడుగులు పడతాయని

అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఎంఏ సాహిద్ హుస్సేన్, మెప్మా పిడి వేణు, మాధవరెడ్డి, ఐఈసి ఎక్స్ పర్ట్ ఫణి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హాకీ క్లబ్ మాజీ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, అధ్యక్షులు తోట రాజేంద్ర ప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధిక, ఎంఈఓ భూపతి శ్రీనివాస్, ఎంవిఐ కంచె వేణు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, సిడిపిఓ సుగుణ, బస్తీ దవఖాన డాక్టర్ జరీనా, సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్ రావు, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోరం సంజీవరెడ్డి, మండల అధ్యక్షులు వి. వెంకటేశ్వర్లు, బి. రాజ్ కుమార్, ఏఈ సాంబరాజు, మేనేజర్ భూపాల్ రెడ్డి, టిపిఓ అశ్విని గాంధీ, కిషన్ రావు, నలుబాల వేణుగోపాల్, వార్డు అధికారులు, శానిటరీ జవానులు, మెప్మా ఆర్పీలు, పలువురు కార్మికులు, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కాగా పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన పలువురు ఉద్యోగులకు, కార్మికులకు కమిషనర్ అవార్డులు అందజేశారు.



# గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో జాప్యం

## - ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి నియోజకవర్గానికి 1500 ఇందు మంజూరు అయ్యాయనీ, జగిత్యాల నూకపల్లి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం గత ప్రభుత్వం నిర్లక్ష్యం, నిధుల లేమితో ఆలస్యం అయిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నూక పల్లి నర్సింగాపూర్ గ్రామ శివారులో సర్వే నెంబర్లు 172,183,192,193,194-198,421-428 437 సర్వేనెంబర్‌లను గతంలో అర్బన్ హౌసింగ్ కాలనీగా ఏర్పడి చేసి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు చేపట్టారని వాటిని నేడు జగిత్యాల మున్సిపల్‌లో కలపడం జరిగింది అన్నారు. గతంలో నూక పల్లి అర్బన్ హౌసింగ్ కాలనీని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడం లేదా మున్సిపల్ లో కలపకపోవడం వల్ల అభివృద్ధి కాలేదన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి నియోజకవర్గానికి 1500 ఇందు మంజూరు అయ్యాయనీ,జగిత్యాల నూకపల్లి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం గత ప్రభుత్వం లో నిధుల లేమితో ఆలస్యం అయిందని అన్నారు. ముఖ్య



మంత్రి రేవంత్ రెడ్డి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో కలిసి విన్నవించగా 32 కోట్లు మంజూరు చేయగా,18 కోట్లతో మౌలిక వసతులు 14 కోట్లతో నీటి సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. నూక పల్లి నర్సింగాపూర్ పరిసర ప్రాంత సర్వే నెంబర్లు జగిత్యాల మున్సిపల్‌లో కలపడం కోసం క్యాబినెట్ ఆమోదం తెలిపి గవర్నర్ కు పంపగా గవర్నర్ ఆమోదం తెలిపారని, అసెంబ్లీ లో మంత్రి శ్రీధర్ బాబు ప్రవేశ పెట్టారని అన్నారు. ఈ 15 తేదీ ఏప్రిల్‌లో రాజపత్రం గెజిట్ రావడం జరిగింది అని అన్నారు.గెజిట్ ద్వారా జగిత్యాల ఇందిరమ్మ ఇండ్ల కాలనీకి జగిత్యాల మున్సిపల్ ద్వారా నిధులు కేటాయించవచ్చని అవసరమైన సిబ్బందిని ఇతర వతులు ఏర్పాటు చేసే అవకాశం లభిస్తుందని అన్నారు.అమృత్ స్కీమ్‌లో లక్షకు పైన జనాభా ఉన్న పట్టణానికి నిధులు వస్తాయని, జగిత్యాల పట్టణ పరిసర ప్రాంతాలను కలపడం ద్వారా లక్ష పైగా జనాభా ఉన్నారని తద్వారా అమృత్ స్కీం జగిత్యాల పట్టణానికి వర్తించిందని తెలిపారు జగిత్యాల తిప్పన్నపేట రహదారిలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పార్లమెంట్ సభ్యులు అరవింద్ దృష్టికి తీసుకెళ్లగా 17 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు.రాజకీయాలు సేవగా భావించి వచ్చానని ప్రభుత్వం ప్రజలకు వారధిగా ఉంటానని, నిరంతరం జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, అడువాల జ్యోతి లక్ష్మణ్, గోలి శ్రీనివాస్, నాయకులు కృదాసు నాగయ్య, బాల ముకుందం, పంబాల రాము, డిష్ జగన్, కోరే గంగమల్లు, కూసరి అనిల్, వీరబత్తిని శీను, కృదాసు నవీన్, వద్దీ రామ్మోహన్రావు, అల్లే గంగా సాగర్,పిట్ట ధర్మరాజు, దాసరి ప్రవీణ్, కొలగాని సత్యం, సుధాకర్, ప్రభాత్ సింధు ఠాగూర్, సుమన్ రావు, కత్రోజ్ గిరి, అంకం సతీష్,రంగు మహేష్ కూతుర శేఖర్, గట్టు రాజు, రవి శంకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారం వచ్చిన కేసులతో కార్యకర్తలు పరేషాన్

- **కార్యకర్తలకు కేసుల విషయంలో లభించని మోక్షం**
- **అధికారం వచ్చిన అవస్థలే**
- **18 నెలలు అయినా కోర్టుల చుట్టే ప్రదక్షిణాలు**
- **అసంతృప్తిలో మూడు రంగుల జెండా పార్టీ కార్యకర్తలు**

**సూర్య,ముస్తాబాద్**

తమ పార్టీ అధికారం కోసం బిఆర్ఎస్‌ని ఎదుర్కొన్న కాంగ్రెస్ కార్యకర్తలు నేడు అధికారం వచ్చిన కేసులతో పరేషాన్ అవుతున్నారు.అధికారం వస్తే నాయకులు అధికారం చేయిస్తారు ఏమో కానీ, కార్యకర్తలు మాత్రం కష్టాలు పడవలసిందే అన్నదానికి ముస్తాబాద్ కాంగ్రెస్ కార్యకర్తల అవస్థలే ఉదాహరణ.బిఆర్ఎస్‌కి వ్యతిరేకంగా ప్రతిపక్షం కోసం పోరాడుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గల మెత్తిన చాలామంది కాంగ్రెస్ కార్యకర్తలు నేడు గత ప్రభుత్వం పెట్టిన కేసులతో అటు ఆర్థికంగా ఇటు మానసికంగా ఇబ్బందులు పడుతూ తమపై పెట్టిన తప్పుడు కేసుల పై ఎప్పుడు ప్రభుత్వం దృష్టి సారించి తమను బయట పడేస్తుందా అని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే 18 నెలలు కావస్తున్న ఇంకా కార్యకర్తలపై వారి సమస్యలపై అధిష్టానం దృష్టి సారించాలని, లేకపోతే అధినేతలను నమ్మి పార్టీ కోసం ముందుకు వెళ్లి కేసులతో జీవితాలను కోల్పోవలసి వస్తుందని భవిష్యత్తులో ఇంకో మారు పోరాడే అవకాశం ఆసక్తి కార్యకర్తలకు ఉండదని పలువురు కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ముంబై పర్యటనలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**



మహారాష్ట్ర ముంబై పర్యటనలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్వయంకృషి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మంబై లోని ప్రభదేవి ప్రాంతంలోని రవీంద్ర నాట్య మందిర్‌లో ఏర్పాటు చేసిన పల్లె పాటలు గానలహరి కార్యక్రమంలో ప్రముఖ బాలీవుడ్ కమెడియన్ జానీ లివర్, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, సింగర్ మధు ప్రియతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను స్వయం కృషి ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు.

# రాజన్న సేవలో ఎస్పీ మహేష్ బి గితే

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఎస్పీ దంపతులకు ఆలయ అర్చకులు వేద పండితులు స్వస్థితో స్వాగతం పలికారు. ముందుగా ఎస్పీ స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వాదం చేయగా, ఆలయ ఈఓ వినోద్ లడ్డు ప్రసాదం అందజేశారు.ఎస్పి వెంట వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# ఈనెల 22 న దివ్యాంగులకు ఇంటర్వ్యూలు

**సూర్య, వీణవంక**

2024-25 ఆర్థిక సంవత్సరంలో లోన్‌కు సంబంధించి ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు (పి.హెచ్.సి)లను ఎంపిక చేయుటకు ఈనెల 22 మంగళవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగునని ఎంపిడివో తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు తప్పకుండా హాజరు కావాలని తెలిపారు.

# కారు, బైక్‌ను డీ కోట్టిన సంఘటనలో కేసు నమోదు

**సూర్య గంగాధర**



గంగాధర మండలం మధురానగర్ శివారులో రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటనలో కేసు నమోదు చేసినట్లు ఎస్సై వంశీ కృష్ణ తెలిపారు. ఈనెల 18న మధురనగర్ రహదారిపై బైక్ మీద వెళ్తున్న వ్యక్తిని ఎదురుగా వచ్చిన కారు డీ కొట్టడం జరిగిందని,బైక్ మీద ఉన్నా వ్యక్తి మామిడిపల్లి గ్రామానికి చెందిన కుసుంబు ఇల్లయ్య తీవ్రగాయలు అయినట్లు తెలిపారు.కారు నడిపే వ్యక్తి ఎండీ సదుల్ల అని తేలిసింధని తెలిపారు.ఈ సమాచారంతో సంఘటన స్థలానికి చేరి వివరాలు నమోదు చేసుకున్నట్లు పేర్కొన్నారు. గాయపడిన వ్యక్తి కుటుంబ సభ్యులు పిర్యాదుదారు కుసుంబు సత్తవ్వ ఇచ్చిన పిటిషన్ మెరకు స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# భూ సమాస్యల పరిష్కారానికి "భూ భారతి"

## - ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

**సూర్య వెల్లటూర్**



భూ సమస్యల సత్వర పరిష్కారానికి 'భూ భారతి' పరిష్కారం చూపుతుందని ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.శనివారం వెల్గటూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో "భూ భారతి"చట్టం పై నిర్వహించిన అవగహన సదస్సులో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి పాల్గోన్నారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ భూ భారతి చట్టం 100 ఏళ్ల వరకు రైతులకు భూ సమస్యలు లేకుండా చేస్తుందన్నారు. రైతుల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం,ఏళ్ల నాటి రైతుల సమస్యలు పరిష్కారించేందుకు సీఎం రేవంత్ రెడ్డి భూ భారతి చట్టం అమలు చేస్తున్నారని చెప్పారు.గతంలో బిఅర్ఎస్ పాలనలో రైతులు ధరణి పోర్టల్ ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో రైతు సంక్షేమనికి భూ భారతి చట్టాన్ని డాక్టర్ బి. అర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ నూతన చట్టాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేఖర్, ఎంపిడిఓ వెంకటేశ్వర్ రావు,ఎంఏఓ సాయి కిరణ్, వ్యవసాయ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి, శైలందర్ రెడ్డి,గోపాల్ రెడ్డి,ప్యాక్స్ చైర్మన్ గోలీ రత్నాకర్, మెరుగు మురళి గౌడ్, సందీప్ రెడ్డి, మెరుగు నరేష్, సంకోజీ శ్రీనివాస్,పూదరి రమేష్,ఏఈఓలు, రైతులు తదితరులు పాల్గోన్నారు.

# గింజ కటింగ్ లేకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు

**- యాసంగిలోనూ సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్**

**- బీజేపీ, బీఆర్ఎస్ ఓర్వలేక అసత్య ఆరోపణలు - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**సూర్య - పెద్దపల్లి రూరల్**

గింజ తరుగు లేకుండా కాంగ్రెస్ సర్కార్ వడ్లను కొనుగోలు చేస్తోందని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి, నిట్టూర్, తుర్కలమద్దికుంట, కాసులపల్లి, పాలితం, గోపయ్యపల్లి, కాపులపల్లి, కనగర్తి, మేరపల్లి, బొంపెల్లి, రాగినేడు, బ్రాహ్మణపల్లి, అప్పన్నపేట్, చందపల్లి, గౌరెడ్డిపేట, ముత్తారం గ్రామాల్లో అప్పన్నపేట, పెద్దపల్లి సింగల్ విండో, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం స్థానిక నాయకులతో కలిసి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గత వానాకాలంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో 147 మంది రైతులకు సన్నవడ్లకు రూ. 42,36,800 బోనస్ చెల్లించమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సన్నవడ్లకు రూ. 1234 కోట్లు బోనస్ చెల్లిస్తే పెద్దపల్లి నియోజకవర్గంలో రూ.59.62కోట్లు చెల్లించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నవడ్లు పండించి ఎక్కువ బోనస్ పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు దక్కిందన్నారు. ప్రస్తుత యాసంగిలో కూడా సన్నవడ్లకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని పెద్దపల్లి పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా బోనస్ ఇస్తామన్నారు. సీఎం చొరవతో సీడ్ కంపెనీల యాజమాన్యాలు రైతులు చెప్పినట్లు నడుచుకునే స్థాయికి వచ్చారని, గతంలో కంటే క్వింటాల్ సీడ్ ధాన్యానికి రూ. 2 వేల నుండి 5 వేలవరకు ఎక్కువ ధర సీడ్




యాజమాన్యాలు చెల్లిస్తున్నారని అన్నారు. సీడ్ సాగు చేసిన రైతుల పంటలు ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతింటే ఎకరాకు రూ. 20 వేలు నష్టపరిహారం చెల్లిస్తామని సీడ్ కంపెనీల యాజమాన్యాలు రైతులకు బాండ్ పేపర్లు రాసిచ్చారని, అది కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు, చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. సీడ్ పండించిన రైతుల ఒపి ధాన్యానికి క్వింటాలుకు రూ. 2900-3000 చెల్లిస్తున్నారు వివరించారు. 11ఏళ్ళ కాలం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, 10 ఏళ్లు రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ రైతులకు ఏం చేశారని ప్రశ్నించారు. రైతులకు మేలు చేస్తుంటే ఓర్వలేకనే ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . అప్పన్నపేట్ సింగిల్ విండో పరిధిలోని 17 గ్రామాల్లో గత వానాకాలంలో 2398 మంది రైతుల నుంచి 1,49,168 క్వింటాళ్ల సన్న ధాన్యం కొన్నామని వీరికి 7 కోట్ల 45 లక్షలకు పైగా బోనస్ చెల్లించామని తెలిపారు. అలాగే పెద్దపల్లి సింగల్ విండో సొసైటీ పరిధిలోని 14 గ్రామాలలోని 3133 మంది రైతుల నుంచి 2,06,431.20 క్వింటాల్ సన్న వడ్లకు 10 కోట్ల 32 లక్షల 15 వేల 6 వందల బోనస్ రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని అన్నారు. నాలుగున్నర ఎకరాల వరకు ఎకరాకు రూ. 6 వేల చొప్పున రైతు భరోసా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. ప్రస్తుత యాసంగిలో కూడా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కోతలకు తావులేదని స్పష్టం చేశారు. చివరి గింజవరకు మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి మనోహర్ పెద్దపల్లి, అప్పన్నపేట సింగిల్ విండో చైర్మన్లు మాదిరెడ్డి నర్సింహ రెడ్డి, చింతపండు సంపత్, సింగిల్ విండో కార్యదర్శులు మదన్ మోహన్, గడ్డి తిరుపతి, మార్కెట్, విండో డైరెక్టర్లు, అధికారులు, మాజీ జడ్పీటీసీ బండారి రామ్మూర్తి, సందనవేన రాజేందర్, నూగిల్ల మల్లయ్య, అరే సంతోష్, ఎనగందుల ప్రదీప్, ఆళ్ల సుమన్ రెడ్డి, భూతగడ్డ సంపత్, సయ్యద్ మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, ఏదేల్లి శంకర్, అంజన్ రావు, కలబోయిన మహేందర్, మండల సత్యనారాయణ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, కొమ్ము అభిలాష్, జడల రాజు, సుధాకర్ రెడ్డి, నేతెట్ల కుమార్, తూముల సుభాష్, మహేష్, నదీమ్, నల్లగొండ కుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్డీ పార్టీ కార్యాలయం ప్రారంభం

**సూర్య-గోదావరిఖని**

తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ డెమొక్రటిక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ శనివారం కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా రామగుండం నియోజకవర్గానికి సంబంధించిన ఆ పార్టీ ప్రధాన కార్యాలయాన్ని గోదావరిఖని పట్టణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీరాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని, ఇందుకు స్థానిక నాయకులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. రామగుండం నియోజకవర్గంలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని, తెలంగాణ ప్రాంతంలోని



రాజకీయ పార్టీలకు ధీటుగా టిఆర్ఎస్డీ పార్టీ ఉండబోతుందని అన్నారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా పార్టీలోకి మేధావులు విద్యావంతులు ప్రొఫెసర్లు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, యూనివర్సిటీలకు చెందిన విద్యార్థులు చేరబోతున్నట్లు ప్రకటించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు, పార్టీ యూత్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఈదునూరి నర్సింగ్, ఎస్సీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రమేష్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు తోడేటి స్వరూప, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల జైపాల్ గౌడ్, చిగుర్ల రాజు, పోలే శ్రీనివాస్, కార్పొరేషన్ అధ్యక్షులు నీలం బిక్షపతి, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శనిగారపు శివకృష్ణ, దిగువ యాదగిరి, వాసంపల్లి సంపత్, తాటికొండ రమేష్, కొండ అశోక్, బాలసాని సరోజన, మంజుల పాల్గొన్నారు.

## ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మీనాక్షి నటరాజన్‌కు వినతి

**సూర్య, హుజురాబాద్**



ఎస్సీ-ఏ గ్రూపులోని 15 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని హైదరాబాద్‌లో ఏఐసిసి ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ కు శనివారం బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్న తెలంగాణలో నివసిస్తున్న బేడ బుడగ జంగాలు అన్ని రంగాలలో వెనుకబడిపోయారని, బేడ బుడగ జంగాల అభ్యున్నతి కోసం కార్పొరేషన్ లో చైర్మన్ పదవి ఇవ్వాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో బుడగ జంగాలకు 15 శాతం అవకాశాలను కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవుడు కుమార్, కప్పెర జంగయ్య, పత్తి బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## రూ. 50 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం బొంతుపల్లి గ్రామంలో పొన్నాల పోచయ్యకి రూ.50,000 సిఎం ఆర్ఎఫ్ చెక్కును వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చదువు జైపాల్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు జున్నుతుల కోమల్ రెడ్డి, చొప్పరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అదనపు రుణాలు అవసరం

**సూర్య, హుజురాబాద్**



రైతులకు అదనపు రుణాలు అవసరమని రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగె భాస్కర్ అన్నారు. శనివారం హుజురాబాద్ కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవ కమిటి ఆధ్వర్యంలో రైతు రక్షణ సమితి వ్యవసాయ అధికారులు అవగాహన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రైతులకు పంట రుణాలకు ఆధారంగా దీర్ఘకాలిక రుణాలు అవసరం ఉన్న నేపథ్యంలో వారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ హైకోర్ట్‌లో తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు ప్రజా ప్రయోజన వాజ్యం వేశారు. దానికి సంబంధించి మండల న్యాయ సేవ కమిటి, హుజురాబాద్ కోర్ట్ ఆవరణలో సమావేశం నిర్వహించడం జరిగింది. మండల న్యాయ సేవ కమిటి, చైర్మన్ పిబి కిరణ్ కుమార్ మాట్లాడుతూ బ్యాంకుల నుంచి పంట రుణాలకు ఆధారంగా దీర్ఘకాలిక రుణాలు అవసరం ఉన్నటువంటి రైతులు రుణ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులందరూ ప్రైవేటు సంస్థల్లో అప్పులు తీర్చుకోవడానికి రుణాలు మంజూరు చేయడానికి బ్యాంకర్లు సైతం ఒప్పుకున్నారని తెలిపారు. తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ ప్రైవేటు అప్పుల బాధతో ఉన్న రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏడిఏ గూండా సునీత, మానకొండూర్ రేడియే శ్రీధర్, వివిధ బ్యాంకు మేనేజర్లు, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## బోర్నపల్లిలో ప్రత్యేక వైద్య శిబిరం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి వార్డు కార్యాలయంలో శనివారం ఆయుష్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం జరిగింది. ఈ నెల 18 నుంచి 22 వరకు జరిగే పోషక్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రక్తహీనత, పౌష్టికహారం లోపంతో కలిగే అనర్థాల పై అవగాహన కల్పిస్తున్నట్లు బోర్నపల్లి ఆయుర్వేదిక్ డాక్టర్ భూక్యా సరోజ అన్నారు. ఈ సందర్భంగా యోగ మీద అవగాహన కల్పించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు ఆయుర్వేద వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ పిహెచ్సీ హెచ్ఈఓ విజయేందర్ రెడ్డి, ఫార్మాసిస్ట్ రమేష్, ఎఫ్ఎన్ఓ మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మూగ జీవిని కాపాడిన పంచాయతీ కార్యదర్శి

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలోని గ్రామ పంచాయతీ ముందు ఒక మూగ జీవికి చిన్న పిల్లలతల్లికి ఉన్న కుక్కకు ప్లాస్టిక్ డబ్బా మూతికి తగిలించుకొని శ్వాస అందక నీరు,ఆహారం లేకుండా ఉండగా పంచాయతీ కార్యదర్శికి కనిపించగా వెంటనే గ్రామపంచాయతీ సిబ్బంది లింగయ్య కారోభార్ బింగి గణేష్ ఆశ వర్కర్ శనిగరం సుగుణ ఫీల్డ్ అసిస్టెంట్ సంబరాజు గ్రామ యువకుడైన బర్రె జ్ఞోహిత్, బెజ్జంకి కరుణ సహాయముతో మూగ జీవికి ఉన్న ప్లాస్టిక్ డబ్బాను చాకచక్యంగా తొలగించడం జరిగింది. కార్యదర్శి అమృత వర్షిని మాట్లాడుతూ గ్రామంలో ప్లాస్టిక్ నిర్మూలించాలని దీనివల్ల మానవ మనుగడకు మూగజీవులకు ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉందని అన్నారు. ఇలాంటి మూగ జీవులను కాపాడుకునే బాధ్యత గ్రామంలో ప్రతి ఒక్క పౌరుడికి ఉందని తెలిపారు. గ్రామ ప్రజలు కార్యదర్శికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా విజ్ఞాన్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్‌లో శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల విద్యా ర్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. హుజురాబాద్ పట్టణంలోని స్థానిక విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ డే జరుపుకున్నారని పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వ ర్ తెలిపారు. ఈ సందర్భంగా కిండర్ గార్టెన్ పిల్లలు చేసిన ఆక్టివిటీస్, రైమ్స్, డాన్సులు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా పిల్లలకు ఉత్తీర్ణ త పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ యాదవ్, రిటైర్డ్ టీచర్ గంజి జనార్ధన్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపల్ శ్రీనివాస్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ భారతితో భూ సమస్యలకు పరిష్కారం

## - మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ
## - ఇల్లంతకుంటలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులో ఎమ్మెల్యే, కలెక్టర్ లు

**సూర్య, ఇల్లంతకుంట**

భూ భారతితో భూ సమస్యలకు పరిష్కారం చూపు తుందని మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం భూ భారతి చట్టంపై అవగాహన సదస్సును ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే,కలెక్టర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే, కలెక్టర్ లు మాట్లాడుతూ, ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు - భూ భారతి రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకు వచ్చిందని తెలిపారు. హక్కు ల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చెయ్యడానికి ముందు భూముల సర్వే ఉంటుందని వివరిం చారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందని వెల్లడించారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేస్తారని,భూమి హక్కులు ఎలా సంక్రమించినా మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేస్తారని వివరించారు. మ్యాప్ జియో ట్యాగింగ్ తో పాస్



బుక్కులు జారీ చేస్తామని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, రిజిస్ట్రేషన్ అనంతరం భూధార్ కార్డుల జారీ చేస్తుందని తెలిపారు. ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు ఉంటుందని వివరించారు. మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వం, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.అనంతరం మానకొండూ రు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ధరణి చట్టంలో లోపాలతో రైతులు, ప్రజలు ఎండ్లపాటు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. వీటిని పరిష్కరించే దుకు సుదీర్ఘ సమీక్షలు, నిపుణుల సలహాలు, సూచనలతో రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని వెల్లడించారు.భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సరైన ప్రణాళికతో భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. భూ సమస్యలతో బాధపడే వారంతా చట్టాన్ని సద్వినియోగం చేసుకొని హక్కులు పొందాలని పిలుపునిచ్చారు. రైతులకు ఉచిత న్యాయ సహా యం అందజేస్తారని వివరించారు. గ్రామ రెవిన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, తహసిల్దార్ ఫారూక్,ఎంపిడిఓ శశికళ,మాజీ ఎంపిపిలు వూట్కూరి వెంకటర మణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్,ప్యాక్స్ మాజీ చైర్మన్ ఐ రెడ్డి మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి, అధికారులు సిబ్బంది, రైతులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

---

### జ్యోతిష్మతి సంస్థల సమూహంలో
# ఉత్సవ్ 2025 పేరిట వార్షికోత్సవ వేడుకలు

**సూర్య, తిమ్మాపూర్ / కరీంనగర్**

ఉత్తర తెలంగాణలోని ప్రముఖ విద్యా కేంద్రమైన జ్యోతిష్మతి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ తన వార్షిక దినోత్సవం, ఉత్సవ్ 2025ని 19 ఏప్రిల్ 2025న కరీంనగర్‌లోని తన క్యాంపస్‌లో అత్యంత ఉత్సాహంగా, వైభవంగా జరుపుకుంది. ఈ కార్యక్రమంలో ప్రఫుల్ దేశాయ్, ఐఏఎస్, అదనపు కలెక్టర్, కరీంనగర్, వి కామాక్షి ప్రసాద్, డైరెక్టర్, రీసెర్చ్, డెవలప్‌మెంట్, JNTU హైదరాబాద్, గౌరవ అతిథిగా పాల్గొన్నారు. వారి స్పూర్తిదాయ కమైన ప్రసంగాలు విద్యార్థులను విద్యా మరియు వృత్తిపరమైన నైపుణ్యాన్ని కొనసాగిస్తూ ఆవిష్క రణ, నాయకత్వం, సామాజిక బాధ్యతను స్వీకరిం చేలా ప్రోత్సహించాయి. ప్రఫుల్ దేశాయ్ తన ప్రధాన ప్రసంగంలో సంపూర్ణ విద్య యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. కేవలం





ఇంజనీర్లు, వృత్తినిపుణులనే కాకుండా భావి బాధ్యతగల పౌరులను తీర్చిదిద్దడంలో సంస్థ చేస్తున్న కృషిని కొనియాడారు. విద్యా, పరిశోధ నలు రెండింటిలోనూ జ్యోతిష్మతి సాధించిన స్థిరమైన పురోగతిని సంస్థ యొక్క సన్నిహిత విద్యావేత్త ప్రొఫెసర్ వి కామాక్షి ప్రసాద్ ప్రశంసించారు. జాతీయ విద్యా ప్రాధాన్యతలకు అనుగుణంగా, పరిశోధన-ఆధారిత అభ్యాసనా సంస్కృతిని పెంపొందించడంలో సంస్థ యొక్క ప్రయత్నాలను ఆయన అభినందించారు. విద్యార్థులు నిరంతర విద్యాభ్యాసనను కొనసాగి స్తూ, నూతన సాంకేతిక ఒరవడికలను పునికి పుచ్చుకొని తమ లక్ష్యాలను సాధించాలని అభిలాషించారు.జ్యోతిష్మతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ ప్రిన్సిపల్ డాక్టర్ టి. అనిల్ కుమార్ గారు వార్షిక నివేదికను సమర్పించడం తో కార్యక్రమం ప్రారంభమైంది, గత సంవత్సరం విద్యావిషయక విజయాలు, నియామకా లు, పరిశోధన ఫలితాలు, సహ-కరి క్యులర్ ఎక్సలెన్స్‌ను విషదపరిచారు. ఈ సభకు చైర్మన్ జె. సాగర్ రావు అధ్యక్షత వహించి, సంస్థ యొక్క భవిష్యత్తు పట్ల తన దృక్పథాన్ని పంచుకున్నారు. అకడమిక్ నాణ్యత, మౌలిక సదుపాయాలను నిరంతరం మెరుగుపరచడానికి యాజమాన్యం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించారు. సెక్రటరీ, కరస్పాండెంట్ జె. సుమిత్ సాయి ఈ కార్యక్రమా నికి తమ అభినందనలు తెలియజేశారు. ఇంటర్-కాలేజియేట్ టెక్నికల్, స్పోర్ట్స్ పోటీలు, ఇంట్రా-కాలేజ్ సాంస్కృతిక పోటీలలో విజేతలకు ట్రోఫీలు, పతకాలు, నగదు బహుమతులు, ప్రశంస పత్రాలతో సత్కరించారు.ఈ కార్యక్రమా ల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారుఉత్సవ్ 2025 కేవలం విజయాల వేడుక మాత్రమే కాదు, జ్యోతిష్మతి విద్యార్థి సంఘాన్ని నిర్వచించే ప్రతిభ, ఐక్యత, ఆత్మ యొక్క శక్తివంతమైన ప్రదర్శన.సంగీతం, నృత్యం, ద్వారా తమ కళానైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ విద్యార్థులు రంగు రంగుల సాంస్కృతిక ప్రదర్శనలతో వేడుకలు ముగిశాయి.

---

## పేకాట రాయుళ్ల అరెస్టు

**సూర్య, గంగాధర**

గంగాధర మండలం హిమ్మత్ నగర్ శివారు ప్రాంతంలోనీ శనివారం ఒక చెట్టు కింద కొంత మంది వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమా చారం తెలుసుకున్న గంగాధర ఎస్సై వంశీ క్రిష్ణ సిబ్బందితో కలిసి వెళ్లి వారిని పట్టుకున్నట్లు తెలిపారు. వారి దగ్గర నుండి 9600 రూపాయలు మరియు పేకాట ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.వారిని విచారించగా వారంతా హిమ్మతనగర్ గ్రామానికి చెందిన పొత్తూరి రాజేందర్, బొంగని సత్యనారాయణ, జంగపెల్లి రాజేశం గట్టుభూత్కూర్ కి చెందిన ఒరుగంటి రాజు గా పోలీసులు గుర్తించిన్నట్లు తెలిపారు. కేసు దర్యాప్తు ఉన్నట్లు పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం చెల్పూర్ శివారులోని గ్రామం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు అయ్యాయని గ్రామస్తులు తెలిపారు. ద్విచక్ర వాహనంపై వస్తున్న వారు అదుపు తప్పి డివైడర్ ను ఢీకొనడంతో హుజురాబాద్ పట్టణానికి చెందిన హరి చరణ్, రాజశేఖర్ లకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే వారిని హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజిఎంకు తరలించారు.

---

## పార్టీ ఆవిర్భావ కార్యకర్తలను, నాయకులు కలుపుకొని పోవాలి

- పార్టీలో సముచిత స్థానం కల్పించాలి
- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ డి.సంపత్

**సూర్య, కరీంనగర్**



బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ కార్యకర్తను నాయకులు కలుపుకొని పోవాలని...పార్టీలో సముచిత స్థానం కల్పించాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ డి.సంపత్ పార్టీ అగ్ర నేతలను కోరారు.పార్టీ ఆవిర్భావంచి 25 సం.లు అవుతున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పాత కార్యకర్తలను ప్రస్తుత నాయకులు కలుపుకో లేకపోతున్నారని అన్నారు. 2001 లో జలదృశ్యంలో కేసీఆర్ పార్టీ పెట్టిన ప్పుడు, మీటింగ్ కు ఆకర్షితునినై అప్పటి నుండి ఇప్పటికి వరకు పార్టీలోనే కొనసాగుతున్నాను. తెలంగాణ ప్రజల కోసం తెలంగాణ ఉద్యమ సమయం లో తెలంగాణ రావాలని నావంతు పోరాటం చేసాను. ఆనాటి ఉద్యమ సమయంలో గల్లీ నుండి ఢిల్లీ వరకు తెలంగాణ కోసం, పార్టీ సిద్ధాంతాల కోసం ఎన్నో కార్యక్రమాలను నిర్వహించాను అని అన్నారు. ఇది ప్రతి యొక్క కార్యకర్తలకు, ప్రతి యొక్కనాయకుడికి తెలిసినదే. పార్టీ ఆవిర్భావం నుండి ఇప్పటి వరకు పార్టీ గెలుపు కోసం నా వంతుగా కృషి చేసాను. ఇకనైనా ఇప్పుడు ఉన్న లీడర్ల వారి మనస్సు మార్చుకొని పార్టీ కోసం పని చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఇప్పుడు ఉన్న కొందరు లీడర్లు వివిధ పార్టీల నుండి వచ్చి మాలాంటి కార్యకర్తలను కలుపులేక పోవడం చాలా బాధకరంగా ఉంది. మాలాంటి కార్యకర్తల సహాయంతోనే ఇప్పుడు ఉన్నటువంటి లీడర్లు గెలుపొంది మమ్ములను మరిచిపోతున్నారు అని అన్నారు.ఇకనైనా మాలాంటి కార్యకర్తలను కలుపుకొని కలిసి పనిచేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్, జిల్లా ఇండస్ట్రియల్ శాఖలను ప్రక్షాళన చేయాలి

- బీఎస్పీ వీర్నపల్లి మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం బీఎస్పీ వీర్నపల్లి మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ శనివారం విలేక రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. దాదాపు ఎన్నో ఏళ్లుగా ఎస్సీ కార్పొరేషన్‌లో, జిల్లా ఇండస్ట్రి యల్ శాఖ లలో జరుగుతున్న అవినీతి ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయన్నారు. గతంలో జిల్లా ఇండస్ట్రియల్ అధికారి కూడా అనిషాకు దొరికిన దాఖలాలు ఉన్నాయి అన్నారు. ఈ దళారి వ్యవస్థ వల్ల అసలైన, అర్హులైన లబ్దిదారులకు అన్యా యం జరగటమే కాకుండా వారికి డబ్బులు ఇచ్చి మోసపోతున్నారని వాపోయారు. పేరుకే ఎస్సీల కోసమని భారీగా నిధులు కేటాయిస్తున్నామని ప్రగల్బాలు పలుకుతున్న తీరు ప్రస్తుత ప్రభుత్వం అయిన చరమ గీతం పాడాలని కోరారు. దాదాపు 2020-21వ ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటి వరకు గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి మీద విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు బనాయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీలకు కేటాయించిన నిధులు ఎటువైపు దారి మళ్లించారో తెలుపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా రాజీవ్ యువ వికాసం పథకంలోనైన పారదర్శకంగా వ్యవహరించి అర్హులైన వారికే ఋణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ ప్రకటనల మాదిరిగా ప్రతి సంవత్సరం ఇచ్చిన వారి జాబితాను ప్రజలకు తెలిసే విధంగా పెట్టాలన్నారు. ఒకవేళ అర్హత లేకపోతే ఎందుకు ఋణం మంజూరు కాలేదో కారణాలతో లబ్ధిదారునికి వివరణ ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకొని ప్రక్షాళన చేయాలి కోరారు.

## "లక్ష్యంతో చదువు"కుని "ఉన్నత స్థాయికి" ఎదగాలి..

- అలరించిన "శ్రీ ప్రగతి" యూఫోరియా వార్షికోత్సవం

**సూర్య, రామడుగు**



రామడుగు మండలం గోపాల్ రావు పేట శ్రీప్రగతి పాఠశాలలో యూఫో రియా పేరుతో శనివారంరాత్రి వార్షికోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఒక లక్ష్యంతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తరగతి గదులలో తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు.విద్య నేర్చుకోవ డంలో ఉన్న గొప్పతనం వేరే దేనిలోనూదొరకదని సూచించారు. అనంత రం సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు పలువురిని ఎంతగానో ఆకట్టు కున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అన్నదానం రాధా కృష్ణ డైరెక్టర్లు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదంలో జాప్యం జరగకుండా చూడాలి

## - బీసీ సాధికారిత సంఘం నేత పొలాస నరేందర్


**సూర్య, వేములవాడ**

బీసీలకు స్థానిక సంస్థలలో, విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర గవర్నర్ ఆమోదంతో కేంద్రానికి పంపిన బిల్లులలో జాప్యం చేయకుండా, ఎలాంటి అడ్డంకులు సృష్టించకుండా, లేని పోని కుంటి సాకులు చూపకుండా చట్టబద్ధంగా, శాస్త్రీయంగా పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదించి, రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో బిల్లులను చేర్చి, 42 శాతం రిజర్వేషన్లతో త్వరగా స్థానిక సంస్థలకు ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ కోరారు.బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదంలో జాప్యం జరిగితే, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో జాప్యం జరుగునని, గత ఏడాది నుండి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడంతో, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు రాకపోవడంతో గ్రామాలలో అభివృద్ధి కుంటుపడుతుందని, గవర్నర్ ఆమోదంతో కేంద్రానికి పంపిన బిల్లులపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలు చేస్తూ ,అనుకూలంగా బీసీ రిజర్వేషన్ బిల్లులను చట్టబద్ధంగా ఆమోదించి ,త్వరగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని పొలాస నరేందర్ ప్రభుత్వాలను కోరారు.బీసీలకు రాజకీయాల్లో సముచిత స్థానం, భాగస్వామ్యం కల్పించాలని గత కొన్ని దశాబ్దాల నుండి బీసీ వర్గాలు గొంతెత్తి పోరాడడం, ,బీసీల్లో రాజకీయ చైతన్యం పెరగడంతో పాటుగా,రాజకీయాల్లో బీసీల్లో వారి స్థానాన్ని గుర్తించుకునే దిశగా చైతన్యం కనపడడం వలన ఈ రోజు అన్ని రాజకీయ పార్టీలు బీసీల జపం చేస్తున్నాయని ఇది బీసీలకు శుభపరిణామం అని నరేందర్ అన్నారు.కేవలం స్థానిక సంస్థల్లోనే కాకుండా,దేశ జనాభాలో సుమారు 60 శాతం ఉన్న బీసీలు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని అంతే కాకుండా రాజ్యాధికారంలో భాగస్వాములు కావడానికి,బీసీలమెంతో మాకంత వాటా అనే నినాదంతో ముందుకు వెళ్తున్నారని,రోజు రోజుకు బీసీ నినాదం బలపడుతున్నదని ,బీసీలు రానున్న ఎన్నికల్లో కీలకమైన శక్తిగా మారుతారని నరేందర్ అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా,ఎలాంటి అవరోధాలు సృష్టించకుండ అన్ని రాజకీయపార్టీలు ఐక్యమత్యంతో, ఏకాభి ప్రాయంతో , సమన్వయంతో బీసీ బిల్లుల ను చట్టబద్ధంగా ఆమోదించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను నరేందర్ కోరారు. బిల్లులు ఆమోదం పొందే వరకు బీసీ సంఘాలు అప్రమత్తంగా ఉండాలని బీసీ సంఘాలకు నరేందర్ విజ్ఞప్తి చేశారు



# బీజేపీ కార్యాలయం ప్రారంభోత్సవం

**సూర్య, వేములవాడ**




వేములవాడ పట్టణంలో వార్డువార్డుల పార్టీ ఆఫీసు ప్రారంభవస్థలో భాగంగా వేములవాడ భగవంత రావు నగర్ 27వ వార్డులో రేగుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, బీజేపీ సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి వార్డులో పార్టీని బలోపేతం చేయడానికి వార్డువార్డుల పార్టీ ఆఫీసులు ప్రారంభించుకోవడం జరుగుతుందని, రానున్న మున్సిపల్ ఎన్నికలలో జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పనిచేస్తున్నామని తెలియజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా బిజెపికి మద్దతుగా ఉంటున్న 27వార్డులో భగవంతరావు నగర్ లో పార్టీ ఆఫీస్ ప్రారంభించుకొని మరింత బలోపేతం చేసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం వార్డు బీజేపీ రేగుల శ్రీకాంత్ మాట్లాడుతూ మున్సిపల్ జెండా ఎగరవేయడానికి నా వంతుగా భగవంత రావు నగర్ నుంచి పార్టీకి పార్టీ బలోపేతానికి కృషి చేయడానికి కార్యాలయం ప్రారంభించుకోవడం జరిగిందని తెలియజేశారు. వార్డులలో బీజేపీ బలోపేతానికి అలుపెరుగని కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ కృష్ణస్వామి పిన్నింటి హన్మండ్లు, గుడిసె మనోజ్, రేగుల రాజ్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, యువమోర్చా అధ్యక్షులు,ఓబీసీ మోర్చా కమిటీ సభ్యులు, కిషన్ మోర్చా అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అధిక వడ్డీలతో ప్రజలకు ఇబ్బంది కలిగించిన వ్యక్తికి జరిమానా విధింపు


**సూర్య, ఇల్లంతకుంట.**

మండలం లోని కందికట్కూరు గ్రామానికి చెందిన రంగు శ్రీనివాస్ అనే వ్యక్తి కి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జరిమానా విధించినట్లు ఎస్సై కే.శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.శ్రీనివాస్ అక్రమ వడ్డీ వ్యాపారం నిర్వహిస్తూ ప్రజల ఆర్థిక అవసరాలు ఆసరాగా చేసుకుని అధిక వడ్డీలు వసూలు చేస్తున్నడన్నా సమాచారం మేరకు నవంబర్ నెలలో తనిఖీలు నిర్వహించగా అతని వద్ద ప్రామిసరీ నోట్స్, డాకుమెంట్స్ లభించగా అతనిపై కేసు నమోదు చేసి కేసు విచారణ కొనసాగింది.శనివారం జిల్లా కలెక్టర్ రంగు శ్రీనివాస కి రూ. 20,000 ల జరిమానా విధించారుఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేస్తూ, అట్టి అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని,చట్ట విరుద్ధంగా,అధిక వడ్డీ రేట్లతో ఎవరైనా దౌర్జన్యం చేస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక చేశారు. ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్ధతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలన్నారు. అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు స్థానిక పోలీసు స్టేషన్ లో , లేదా డయల్100 కు పిర్యాదు చేయవచ్చని తెలిపారు.

# గులాబీ దండు కదలాలి

## కెసిఆర్ సభను విజయవంతం చేయాలి

### - చందుర్తిలో ఛలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణలో చల్మెడ




**సూర్య, చందుర్తి**

ఈనెల 27 ఛలో వరంగల్ ఎల్కతుర్తి కెసిఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని శనివారం చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ లో వేములవాడ బి ఆర్ ఎస్ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద సంఖ్యలో చందుర్తి మండల కేంద్రం నుండి కార్యకర్తలందరూ కలిసికట్టుగా రావాలని ఈ సందర్భంగా అన్నారు. బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా పార్టీ రజతోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని.. బహిరంగ సభ వేదిక ద్వారా కెసిఆర్ ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. అనంతరం మండల నాయకులతో కలిసి బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్ర మం లో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్యతో పాటు మండల ప్రజాపతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పోషకాహారం తీసుకోవాలి

## - అంగన్వాడి సూపర్వైజర్ చంద్రకళ

**సూర్య, ఇల్లంతకుంట**



గర్భిణీలు,బాలింతలు,పిల్లలకు సరైన పోషకాహారం తీసుకోవాలని అంగన్వాడీ సూపర్ వైజర్ చంద్రకళ అన్నారు. మండలం లోని గొల్లపల్లె గ్రామంలో అంగన్వాడీ కేంద్రం లో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతలు, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన్నం కార్యక్రమానికిసూపర్ వైజర్ హాజయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతలు పిల్లలు సరైన పోషకాహారం తీసుకోవాలని. సీజన్లో దొరికే అన్ని రకాల పండ్లు కూరగాయలు,పప్పులు తృణ ధాన్యాలు కూడా తీసుకోవాలన్నారు. వేసవికాలంలో నీరు ఎక్కువగా తీసుకోవాలి బయట దొరికే జంక్ ఫుడ్, కొబ్బరి నీళ్లు చెరుకు రసం దాహం తీరడానికి ఉపయోగపడతాయన్నారు. అంగన్వాడి సెంటర్లో ఇచ్చే బాలామృతం ఎగ్స్ తప్పకుండా తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు ప్రతి రోజు అంగన్వాడీ కి వచ్చి ఒక్క పూట భోజనం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్ దేవకి, స్వరూప సిస్టర్, సంధ్య సిస్టర్, ఆశావర్కర్ సొల్లు శాంత, అంగన్వాడి టీచర్ చల్ల వాణి, మీసాల సుగుణ , కడగండ్ల శిరీష, గర్భిణీ స్త్రీ లు, బాలింతలు పాల్గొన్నారు.

# చిన్నారుల్లో పౌష్టికాహార లోపం అధిగమించాలి

## - ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల


**సూర్య, బోయినపల్లి..**



గర్భిణులు బాలింతలు, చిన్నారుల్లో పౌష్టికాహార లోపం అధిగమించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ నిర్మల ఆధ్వర్యంలో గుండన్నపల్లిలో అంగన్వాడీ కేంద్రాములో పోషణ్ పక్షం నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. తల్లులకు పోషణ విలువలు, అదనపు ఆహార విశిష్టత, తల్లి పాల ఆవశ్యకత, రక్తహీనత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. చిన్నారులకు అన్నప్రసన కార్యక్రమం నిర్వహించారు. సూపర్వైజర్ నిర్మల, ఏఎన్ఎం మంజుల ,కార్యదర్శి, అంగన్వాడీ టీచర్ భారతి ,ఆశా వర్కర్ హిమబిందు ,గర్భిణీలు బాలింతలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం వితరణ


**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన చిద్రవేణి అంజయ్య ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా, విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ 50 కిలోల రైస్ బ్యాగ్ లను స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, ఆనందం, రాములు, ప్రభాకర్, మల్లేశం,శ్రీనివాస్, రాజిరెడ్డి, ఎల్లయ్య, నరహరి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

**సూర్య -కోరుట్ల రూరల్**



మండలం మోహన్ రావు పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిక్యాల కిషన్ రావు, సోదరుడు ఇటీవలే మృతి చెందగా కిషన్ రావు, నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చి మనోధైర్యాన్ని వెలిబు చ్చారు, టీపీసీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు, తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయినపల్లి సత్యం రావు, సరికేల్ల నరేష్, జాగర్ల రెడ్డి, గుండవేణి రాజలింగం, శనిగరపు రాజయ్య, జాగర్ల రెడ్డి, జాగర్ల నరేష్ , మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు.

# కొలతల ప్రకారం ఏకరూప దుస్తుల తయారు

## - ఏపీఎం వి గంగాధర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మహిళా సంఘాలకు కేటాయించిన ఏకరూప దుస్తులు కొలతల ప్రకారం తయారు చేస్తారని ఏపీఎం వి.గంగాధర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందించే ఏకరూప దుస్తులకు సంబంధించి రూరల్, అర్బన్ మండలాల్లో ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కొలతలు తీసుకోనే ప్రక్రియను ఆయన శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాల, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి సూచనల మేరకు ప్రతి విద్యార్థి, విద్యార్థినిలకు సరియైన కొలతలు తీసుకొని వాటిని మహిళ సంఘాల సభ్యులచే దుస్తులు కుట్టించి సకాలంలో అందేలా చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా దుస్తులు కుట్టే మహిళా సంఘాల సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మంచి అవకాశం%శీ% ఇవ్వడం, ఇలా ఉపాధి కల్పించడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేయడం జరిగింది.ఆయా గ్రామాల్లో సి.సి. లు రవీందర్, మరియా, విద్యాసాగర్, గంగారం, శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, దుస్తులు కుట్టే సభ్యురాళ్లు, విద్యార్థులు ఉన్నారు.

# రైతుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడేది కాంగ్రెస్ ప్రభుత్వం

**సూర్య- కోరుట్ల**

రైతుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింహారావు అన్నారు శనివారం కోరుట్ల మార్కెట్ కమిటీ ,కోరుట్ల పిఎసిసి ఆధ్వర్యంలో నిర్వహించిన వరి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పొన్నాల అంజిరెడ్డి, కోరుట్ల పిఎసిసి చైర్మన్ ఎలిశెట్టి భూమిరెడ్డి తో కలిసి ప్రారంభించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు .కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కృషి



చేస్తుందన్నారు గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అని చెప్పిన నేతలు ఇప్పుడు వరి ధాన్యం కొనుగోలు పై ఏ విధంగా మాట్లాడుతున్నారని ప్రశ్నించారు .కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతి సెంటర్లో టాల్పరీన్ కవర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలోపట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల లింగారెడ్డి ,నాయకులు పుప్పాల ప్రభాకర్ ,ముత్యాల గంగాధర్ ,రాజోజి భూమయ్య, బూరుగు రామస్వామి గౌడ్ ,అంకం ప్రకాష్ ,వోలేపు రాజేష్, గడ్డం గంగరాజం ,పాతర్ల సత్యం, మహంకాళి ,రాజన్న పిట్టల నరేష్ ,గడే ల విజయ్, గూడ స్వామి ,కుర్మా రాజారెడ్డి ,అల్లం రాజమౌళి ,రాములు ,సోగ్రాభి, మ్యాకల నర్సయ్య ఎంబేరి సత్యనారాయణ ,తుపాకుల బాజన్న,సదుల వెంకటస్వామి , కరుణాకర్, అయిండ్ల గణేష్ ,జీకురి కిషోర్, నజ్జు ,దశరథం ,సోహైల్ , చిట్యాల లక్ష్మీనారాయణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవాళి రక్షణ కోసం ఏసు క్రీస్తు జననం

### - జగిత్యాలలో రన్ ఫర్ జీసస్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఈస్టర్ పర్వ దినాన్ని పురస్కరించుకుని క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ నిర్వహించారు. శనివారం జిల్లా కేంద్రంలో ధర్మపురి రోడ్ లోని వెస్లీ చర్చి జగిత్యాల అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీలో పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జీసెస్ మానవాళి రక్షణ కోసం ఈలోకంలో జన్మించారని, అందరిని సమానంగా చూడాలని, ప్రేమ, కరుణ భావాలతో మెలగాలని, సేవతో ఉండాలని చెప్పిన కరుణమయుడన్నారు. మానవాళి పాప విమోచనానికి యేసు క్రీస్తు తన ప్రాణాలను శిలువలో అర్పించిన రోజున గుడ్ ఫ్రైడేగా, తిరిగి మూడో రోజు సమాధిలో నుండి లేచిన రోజును ఈస్టర్ గా జరుపుకుంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఫాధర్ జీవరత్నం, డాక్టర్ సిల్వన్,బెన్నీ, జాన్ వెస్లీ, విగ్నేష్,చర్చ్ పాస్టర్స్,ముద్దమళ్ళ ప్రభాకర్, క్రైస్తవులు,తదితరులు పాల్గొన్నారు.

## బీమారంలో భూ భారతి పై అవగాహన సదస్సు

**సూర్య మేడిపల్లి/బీమారం**



బీమారం మండలకేంద్రంలో శనివారం రోజు రెవెన్యూ శాఖ ఆధ్వర్యం లో భూ భారతి పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ధరణి పోర్టర్ లో జరిగిన పొరపాట్లను భూ భారతి ద్వారా సరిచేసుకోవచ్చని,భూ భారతి ద్వారా రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. భూమిపై ఎవరికి ఎలాంటి హక్కులు ఉన్నాయి తెలిపే రికార్డుల తోపాటు గ్రామాల వారిగా గ్రామంలో ఉన్న భూమి యజమానులు కలిగి వున్న భూమి వివరాలను రికార్డులలో పొందుపరుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డీ ఓ జీవాకర్,తహసీల్దార్ రవికిరణ్, మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ షాహిద్ ఆలీ,మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్,మేడిపల్లి, బీమారం రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఏనుగు రమేష్ రెడ్డిలు నాయకులు, రైతులు,ప్రజలు పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులతో జిల్లా వైద్యాధికారి సమావేశం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా వైద్య అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలు హజ్ యాత్రకు బయలుదేరే వారితో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల జిల్లా నుండి 39 మంది యాత్రికులు ఎంపిక అయ్యారని వీరందరికీ 24 వ తేదీ రోజున స్థానిక మాతా శిశు కేంద్రంలో వ్యాక్సినేషన్ కార్యక్రమము ఇతర వైద్య పరీక్షలు చేయబడునని తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన యాత్రికులకు వ్యాక్సినేషన్ చేయించిన ధ్రువీకరణ పత్రాలు మెడికల్ సర్టిఫికెట్ ఇవ్వబడునన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఇన్చార్జి సుపరిండెంట్ డాక్టర్ సుమన్ మోహన్ రావు, డిస్ట్రిక్ట్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ హజ్ వైస్ ప్రెసిడెంట్ తస్లీం పాషా, హజ్ మెంబర్స్ ఎంఎ షికిల్ , అబ్దబ్ ,జిల్లా ఇమ్యునైజషన్ అధికారి డాక్టర్ ఎ శ్రీనివాస్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సీతారామాలయ కళ్యాణ మండప నిర్మాణానికి దుబాయి వారధి సంఘం విరాళం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని రామాజీపెట్ గ్రామంలోని శ్రీ సీతా రామాలయం లో నూతన ంగా నిర్మించనున్న కళ్యాణ మండపం నిర్మాణానికి దుబాయ్ వారధి సంఘం సభ్యులు అంత కలిసి రూ 45,500 రూపాయలని విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశమైన దుబాయ్ దేశం కి వెళ్ళిన గ్రామానికి చెందిన యువకులు అంత కలిసి సంఘంగా ఏర్పడి, గ్రామంలో పలు ఆద్యాత్మిక,సామాజిక సేవ కార్యక్రమాలు చేపడు తున్నారు. దీనిలో భాగంగానే గ్రామంలోని శ్రీ సీతారామాలయం కళ్యాణ మండపం నిర్మాణానికి విరాళం అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు దసమందం వెంకటేశ్వర్లు,వాసరి రవి,బెజ్జంకి మోహన్,మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్,మాజీ ఉప సర్పంచ్లు ఆర్మూరు నరేందర్,జకీలేటి హరీష్ రావు,ఆలయ కమిటీ చైర్మన్ కోల రాజు,వారధి సంఘం సభ్యులు కోల శ్రీనివాస్,తొట్లే విష్ణు,అంబల్ల భూమరెడ్డి,న్యావ నంది రాజ్ కుమార్, రవి,గ్రామ నాయకులు అయిలేని భీమారెడ్డి,గుజ్జుల మోహన్ రెడ్డి,ఎనుగంటి పెద్ద లింబయ్య,దుగ్యాల రాంపతి రావు,ఎనుగంటి శంకర్,దొంగ గంగారెడ్డి, గుజ్జులా కిరణ్ రెడ్డి,ఇద్ధం గంగారెడ్డి,దుబాయ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## వృద్ధులకు ఉచిత రక్త నమూనా పరీక్ష పత్రాలు పంపిణి

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



వృద్ధుల కోసం ఉచిత సౌకర్యాలు ఉచిత సేవల కార్యక్రమాలు చేపడు తున్న వృద్ధుల సంక్షేమ సంఘం సేవలు అభినందనీయమని కాంగ్రె స్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు అన్నారు. శనివారం రోజున వృద్ధుల సంక్షేమ సంఘం కోరుట్ల కమిటీ మరియు ల్యాబ్ టెక్నీషియన్ వనమాల ప్రసాద్ ఆధ్వర్యంలో 60 సంవత్సరాల వయసు నిండిన వృద్ధులకు రక్తనమున (బ్లడ్ గ్రూప్)పరీక్షలు ఉచితంగా నిర్వహించిన అనంతరం రక్త నమూనా ధ్రువపత్రాలను సి.ప్రభాకర్ భవన్లో వృద్ధులకు కాంగ్రెస్ పార్టీ నేత జువ్వాడ నరసింగరావు చేతులమీదుగా పంపిణీ చేశారు. అనంతరం నర్సింగరావు మాట్లాడుతూ వృద్ధుల సంఘం కమిటీ ఆధ్వర్యంలో వృద్ధులకు ఉచిత సౌకర్యాలు ఉచిత సేవా కార్యక్రమాలు చేపడుతున్నందుకు కమిటీని అభినందించారు. ప్రభుత్వ పరంగా వృద్ధులను ఆదుకుంటామని వారికి ఏ సమస్య వచ్చినా మమ్ములను సంప్రదిస్తే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పట్టణ కౌన్సిలర్ అన్న0 అనిల్ ఎంబేరిరనాగభూషణం ,పుప్పాల ప్రభాకర్ ,మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి జెట్టి లింగం,తిరుమల గంగాధర్,పేట భాస్కర్ ఎలిశెట్టి గంగారెడ్డి వృద్ధుల సంక్షేమ సంఘం ప్రభాకర్ స్మారక గ్రంథాలయం నేతలు చెన్న విశ్వనాథం,రాచకొండ పెద్దదేవయ్య,రాస భూమయ్య,సుతారి రాములు,ఎండి మౌలానా, ఎన్నం రాధతదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ పాసైన అభ్యర్థులకు ప్రధానమంతి జాతీయ అప్రెంటిషిప్ మేళా

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ లో గల ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఈ నెల 21వ తేదిన ఉదయం10 గంటలకు ప్రధాన మంత్రి జాతీయ అప్రెంటిషిప్ మేళా నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ గంట్యాల రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి మేళాకు ఎల్&టి కంపెనీ, వరుణ్ మోటార్స్, స్నైందర్ ఎలక్ట్రికల్స్, రాణే ఇంజిన్వాల్వ్ పాజిటివ్ ఎనర్జీ సొల్యూషన్, ఎంఫవర్, టాటా మోటార్స్, ఆదర్శ మోటార్స్ కంపెనీ ప్రతినిధులు పాల్గొంటారన్నారు. అంప్రెటిషిప్ చేయకోరు అభ్యర్థులు అంప్రెటిషిప్ వెబైసైట్ http://www.apprenticeshipindia.gov.in లో రిజిష్టర్ చేసుకొని సరియైన ధ్రువ పత్రాలతో ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో హాజరు కావలెను. మరిన్ని వివరాలకు కే. రాజేశ్వర్ రెడ్డి ట్రేనింగ్ ఆఫీసర్ ను లేదా సెల్ 9618593941 సంప్రదించగలరు అన్నారు.

## తల్లిని ఇంట్లోంచి గెంటేసిన కొడుకు


**సూర్య జగిత్యాల ప్రతినిధి**



వెల్గటూరు మండలం స్తంభంపల్లి గ్రామానికి చెందిన లవంగ చిన్నమ్మ అనే వృద్ధురాలిని కొడుకు గోవర్ధన్ ఆమె స్వంత ఇంటి నుంచి తిట్టి, కొట్టి గెంటి వేసి చంపుతానని బెదిరించడంతో శనివారం జిల్లా సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించింది. ధీంతో ఆ వృద్ధురాలి తరపున హరి అశోక్ కుమార్ జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేస్తూ గత 8 ఫిబ్రవరి 2025 న సీ/667/24 న వయో వృద్ధుల సంరక్షణ చట్టం కింద ఆర్డీవో జారీచేసిన ఉత్తర్వులు పాటించని కొడుకు లవంగ గోవర్ధన్ కు సంరక్షణ చట్టం సెక్షన్ 24 ప్రకారం 3 మాసాల జైలు శిక్ష తో పాటు జరిమానా విధించి వృద్ధురాలు లవంగ చిన్నమ్మ కు ఆమె ఇంటిలోనే నివసించడానికి, ఆమెకు పోషణ, వైద్య ఖర్చులు కొడుకు నుంచి ఇప్పించాలని, వ్యవసాయ పట్టా భూమి సాగు చేసుకునే విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు తగు చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ హామీ ఇచ్చారు. వృద్ధురాలి వెంట ఉపాధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్యనారాయణ,డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్ తదితరులున్నారు.

## వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



వేసవి సెలవులలో ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు ఉంటా యని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు, యల్లా అమర్నాథ్ రెడ్డి తెలిపారు. జగిత్యాల రూరల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొలాస లో పనిచేస్తున్న మొహమ్మద్ సలామొద్దీన్ స్కూల్ అసిస్టెంట్ (జీవ శాస్త్రం) ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా గా హాజరై వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వేసవి సెలవులలో ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేయడానికి సిద్ధంగా ఉన్నారని వారు తెలిపార్ను. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సలామొద్దీన్ 29 ఏళ్ల సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఎంతో మంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దారని పాఠశాలలో మౌలిక వసతులు కూడా ఎంతో కృషి చేశారని వారన్నారు సలామొద్దీన్ గారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజమౌళి, మాజీ సర్పంచ్ నందయ్య, డీసీఈబీ సెక్రెటరీ మురళీ మోహన్ చారి, మండల విద్యాధికారులు గాయత్రి, నరేశం, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు గంగా నరసయ్య, టిపిటిఎఫ్ నాయకులు రమేష్, రామచంద్రం, డిటిఎఫ్ నాయకులు నరేందర్ బయలాజికల్ సై న్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు రాజగోపాల్ తిరుపతి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నష్టపోయిన మామిడి తోట రైతులను ఆదుకుంటాం

**సూర్య - కథలాపూర్**

శుక్రవారం సాయంత్రం భారీ గాలులు వీచడంతో మండలంలోని పలు గ్రామాల్లో మామిడి తోట రైతులు నష్టపోయారని వారిని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు పేర్కొన్నారు. శనివారం ఆయన నష్టపోయిన మామిడి తోటలకు పరిశీలించి మాట్లాడారు . సంబంధిత అధికారులతో నష్టాన్ని అంచనా వేయించి పై అధికారులకు నివేదిక పంపే ఎర్పాటు చేస్తామని అన్నారు. నష్టపోయిన మామిడి తోట రెట్కుతులు ఆధైర్య పడవద్దని అన్నారు